పెన్ పవర్
ప్రకాశం



# ప్రమాదకరంగా ... ప్రయాణం....

## అధికారుల తనిఖీలు అంతంత మాత్రమే



**కొనకనమిట్ల పెన్ పవర్ ఫిబ్రవరి 17**

కొనకనమిట్ల మండల ప్రాంతంలో ఆటో ప్రయాణం ప్రందాకరంగా మారింది.ఆటో వాహన నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణికులను తలిస్తున్నారు.నిబంధనల ప్రకారం డ్రైవర్ తో పాటు మరో ముగ్గురు ప్రయాణించాల్సి ఉంది.కానీ కొంతమంది ఆటోల్లో నిల్చొని దాదాపు 15 మంది నుండి 20 మంది వరకు ఎక్కించి రాకపోకలు సాగిస్తున్నారు.దీంతో ఆటో ప్రయాణం ప్రమదకరంగా మారింది.ప్రతి రోజూ ఉదయం ఆయా గ్రామాల నుంచి కూలి పనులకు వెళ్లి సాయంత్రం అదే ఆటోలో తిరిగి వస్తువుంటారు.ఆటోలో పరిమితికి మించి ఎక్కించడంతో పాటు త్వరగా ఇంటికి చేరుకోవాలన్న ఉద్దేశంతో అతి వేగంగా ప్రయాణిస్తుండడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.అధిక సంఖ్యలో ప్రయాణికులను ఎక్కించుకొని ప్రయాణం సాగిస్తుండడంతో పలు సందర్భాలలో ఆటోలు బోల్తా పడి అనేక మంది గాయలపాలయ్యి, పలువురు ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి.పోలీస్ శాఖతో పాటు రవాణా శాఖ అధికారులు ఆటోలలో పరిమితికిమించి ప్రయాణంపై తనిఖీలు అంతంతమాత్రంగానే ఉండడంతో వారు ఆడిందే ఆట పాడిందే పాటగా ప్రయాణాలు సాగిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు తనిఖీలు చేపట్టాలని పలువురు మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి విగ్రహా ప్రతిష్ట

### ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ముత్తుముల సాంప్రదాయ పద్దతిలో

### బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల ఒంగోలు గిత్తలను







**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 17**

గిద్దలూరు పట్టణం, ముండ్లపాడు రోడ్డులో ఆదర్శ విద్యా సంస్థల అధినేత బుడతా తిమ్మయ్య నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ అభయ ఆంజనేయ స్వామి 16 అడుగుల విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఈసందర్బంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఎడ్లు బండ లాగుడు పోటీలు మన సంస్కృతి , సాంప్రసదాయాలకు నిదర్శనం అన్నారు, పశువుల పోషణ నేడు రైతులకు భారమైనదని, అయినా కొందరు రైతులు మన సంప్రదాయాలను నేటికి కాపాడుతున్నారని , ఏదయినా తిరుణాలలు , జాతరలు నిర్వహిస్తే ఎద్దు బండ లాగుడు పోటీలను నిర్వహిచటం జరుతోందన్నారు, ఇంకా బండ పందేలని ప్రోత్సహించే వారుండటం మన అదృష్టమని , ఏదయినా ప్రపంచ ఖ్యాతిని గాంచిన మన ఒంగోలు జాతి గిత్తలను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఆదర్శ విద్యా సంస్థలు అధినేత బుడతా తిమ్మయ్య తన ప్రాంగణంలో 16 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేయటం సంతోష దాయకమన్నారు . రోడ్డు ప్రక్కనే స్వామి ని ప్రతిష్టించటం వలన దారిలో ప్రయాణిస్తున్న వారికి స్వామి అభయమిస్తూ వారి కోరికలు తీరుస్తాడాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్, నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, రాష్ట్ర బీసీ నాయకులు బైలడుగు బాలయ్య, మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, సయ్యద్ శానేషా వలి, తెలుగుదేశం నాయకులు దుత్తా బాల ఈశ్వరయ్య, నంది శ్రీను, ముచ్చుకుంట్ల రామసుబ్బయ్య, పట్టణ కౌన్సిలర్లు, మండల నాయకులు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గో న్నారు.

# రైల్వేలో ఉద్యోగం ఇప్పిస్తానని మోసం

### - పోలీసు స్పందనలో ఎస్పీకి ఫిర్యాదు - పోలీసు స్పందన కు 81 ఫిర్యాదులు



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 17**

తనకు రైల్వేలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి ఒంగోలుకు చెందిన ఒక వ్యక్తి తన వద్ద నుండి కొంత డబ్బులు తీసుకొని తనకు ఫేక్ అపాయింట్మెంట్ ఆర్డర్ ఇచ్చి మోసం చేయడమే కాకుండా కట్టిన డబ్బులు తిరిగి ఇవ్వడం లేదని, తనకు న్యాయం చెయ్యమని పల్నాడు జిల్లాకు చెందిన ఒక వ్యక్తి జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ కు ఫిర్యాదు చేశారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ , పోలీస్ అధికారులు ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 81ఫిర్యాదులు అందాయి. ఆయా ఫిర్యాదులపై జిల్లా ఎస్పీ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు.

**ఈ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని....**

వాట్సాప్ ద్వారా తమకు వీడియో కాల్ చేసి పోలీస్, సిబిఐ అధికారులమని నమ్మించి మీపై బెంగుళూరు లో పోలీస్ కేసు నమోదైనదని భయభ్రాంతులకు గురి చేసి అరెస్ట్ చెయ్యకుండా బెయిల్ ఇవ్వాలంటే డబ్బులు కట్టాలని చెప్పి తమ అకౌంట్ నుండి డబ్బులు ఆర్ టి జి ఎస్, ఫోన్ పే ద్వారా వారి అకౌంట్ కి ట్రాన్స్ఫర్ చేయించుకొని మోసం చేశారని కనిగిరికి చెందిన ఓ బాధితుడు ఫిర్యాదు చేశారు.

సైబర్ మోసగాళ్ళు అమాయక ప్రజల ఫోన్ నెంబరు, ఆధార్, బ్యాంక్ అకౌంట్ వివరాలు పలు మార్గాల్లో తెలుసుకొని సిబిఐ, ఈడి, కస్టమ్, ఏసీబీ అధికారుల్లా వాయిస్/వీడియో కాల్ చేసి ముందుగానే సేకరించిన మీ వివరాలన్నీ చెప్పి మీ పిల్లలు/భర్త/కుటుంబ సభ్యులు తప్పు చేసి మా ఆధీనంలో ఉన్నారని లేదా మీపై క్రిమినల్ కేసు నమోదైనదని, మీ పేరుపై ఉన్న సిమ్ కార్డుతో మరొక వ్యక్తి నేరాలు చేశారని భయపెడతారని, అచ్చం పోలీస్ అధికారులా మాదిరి లోగోస్ కనపడేలా ప్రశ్నలు అడుగుతూ భయపెడుతూ మిమ్మల్ని డిజిటల్ అరెస్ట్ చెయ్యకుండా ఉండాలంటే మీ అకౌంట్ లో ఉన్న డబ్బుని వారి ఖాతాల్లోకి ట్రాన్స్ఫర్ చేయాలని, నేరం చేయలేదని రుజువు అయ్యాక.. ఆ డబ్బును తిరిగి మీకు ట్రాన్స్ఫర్ చేస్తామని నమ్మించి మీ అకౌంట్ల నుండి లక్షల్లో కాజేస్తారని జిల్లా ఎస్పీ తెలియజేసారు.ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీస్ ఎప్పుడూ కూడా లోకల్ పోలీసులను సంప్రదించకుండా ఎవర్ని అరెస్ట్ చేయరని, మీకు తెలియని వాళ్ళ నుండి అనుమానాస్పదంగా వీడియో కాల్స్ వస్తే కాల్ లిఫ్ట్ చేయకపోవడమే ఉత్తమమని, ఏదైనా అనుమానం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి లేదా హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు కాల్ చెయ్యాలని లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్లో ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు రూరల్ సీఐ యన్.శ్రీకాంత్ బాబు, సింగరాయకొండ సీఐ హాజరత్తయ్య, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు రజియా సుల్తానా, ప్రభాకర్ రెడి, సిబ్బంది పాలొన్నారు.



# నల్లమలలో చిరుతపులి మృతి

### వేటగాళ్ళ ఉచ్చులో మృతి చెందినట్లు అనుమానాలు

### అటవి ప్రాంతంలో అధికారుల నిఘా లోపం వల్లే వేటగాళ్ళ ఉచ్చు బిగింపులు

### చిరుతచచ్చిందా ..చంపారా గుట్టుచప్పుడుగా దహన సంస్కారాలు.

### రెండు రోజులు వేచిచూసిన పాత్రికేయులు .సమాచారం ఇవ్వని అధికారులు

**ఆర్ సి ఇన్ చార్జీ యర్రగోండపాలెం పెన్ పవర్ ఫిబ్రవరి 17**

మండలంలోని నల్లమల అటవిప్రాంతనికి కూతవేటుదూరంలో వేటగాళ్ళ ఉచ్చుకు చిరుతపులి బలిఅయిన సంఘటన కలకలంరేపింది.వివరాల మేరకు కోలుకుల గ్రామ సరిహద్దులోని అటవిప్రాంతం చిరుతపులి మృతిచెందిన విషయం ఆదివారం బయటికి వచ్చిన అటవిశాఖ అధాకారులు మాత్రం గోప్యంగా ఉంచి సంఘటన స్ధలానికి ఛేరుకున్న పాత్రికేయులకు అనుమతించకపోవడం విశేషం.గతంలో పుల్లలచెరువు మండలంలోని అక్కపాలెంలో పులిని చంపి తిన్నారని వదంతులు వచ్చి అటవిశాఖలో తర్జనలు బర్జనలు జరిగి కోందరు అధికారులు బదిలి అయిన సంఘటన గతంలో వివాద స్పదంగా మారింది . ఆదివారం మండలంలోని కోలుకుల సమీపంలో చిరుతపులి మృతి చెందడం తెరపైకి వచ్చింది.అసలు నల్లమల అటవి ప్రాంతంలో వలలు వేసేదేంది.ఉచ్చులు బిగించేదేది.ఆ ఉచ్చులో చిరుత పులి మరణించేందేంది.అనేది ఏంది అనేది వందల వేల ప్నశ్న. మండలంలోని కోలుకుల అటవి ప్రాంతంలోని ఫారెస్టు భీటులో చిరుతపులి మృతి చెందడంపై అటవి శాఖ అధికారుల నిండు నిర్లక్ష్యం కనపడుతుంది.

**వేటగాళ్ళ పనేనా..లేక చంపారా**

నల్లమల అటవి ప్రాంతానికి కూత వేటు దూరంలోని కోలుకుల ఫాసరెస్టు రిజర్వు భూములో చిరుతపులి చనిపోవడం.అందులో వేటగాళ్ళ కుచ్చులో చిక్కుకోవడం పలు విమర్శలకు తావిస్తుంది.వన్యమృగ సంరక్షణ కేంద్రగా నల్లమల అటవి ప్రాంతాన్ని పరిగణించిన,వేటగాళ్ళు కుచ్చుబిగిస్తే ఆ శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారా అనేది విమర్శానాత్మకం.

**విలేకరులకు రానియనిధి ఏందుకు.**

కోలుకుల అటవిశాఖ పరిధిలో చిరుత పులి మరణించిన విషయం బాహ్యా ప్రపంచానికి తెలిసి చర్చాంశనీయంగా మారిన,కనీసం ఆ శాఖ అధికారులు నిజనిజాలు తెలిపేందుకు జర్నలిస్టులకు సమాచారం ఇవ్వక పోవడం.సంఘటన స్ధలానికి చేరుకున్నపాత్రికేయులకు కనీసం ఆ ప్రదేశాశానికి రానియ్యక పోవడం విశేషం.

**గతంలొ అల్లిపాలెం..ఇప్పుడు కోలుకుల**

గతంలో పుల్లలచెరువు మండలంలోని అల్లిపాలెంలో పులిని చంపి తిన్నారనే వార్త అప్పట్లో దావానంలా వ్యాపించి అధాకారులు బదిలి అయిన విషయం తెలిసిందే.ప్రస్తుతం కోలుకుల గ్రామ సరిహద్దులో చిరుత పురి మరణించడం పలు విమర్శలకు తావిస్తుంది.



**ఉచ్చువేస్తే అధికారులు చోధ్యం చూసారా.**

నిత్యం అటవి ప్రాంతంలో ఏచిన్నకర్ర తీసుకెళ్ళిన. ఏ చెట్టు కోమ్మను నరికిన పహారా కాసే అటవి శాఖ అధికారులకు ఉచ్చులు బిగించిన వేటగాళ్ళ ఆచూకి తెలియదా.అటవి ప్రాంతంలో చెట్టుచెట్టుకు సిసి కెమెరాలు బిగించి జంతువుల అడుగుజాడలను పరిశీలిస్తున్నా నేపద్యంలో.ఏకంగా చిరుతపులినే హతం చేయడంపై సిసి కెమెరా విజువుల్స్ కనిపించవా సారులు అంటు ప్రజలు విమర్శిస్థున్నారు.

# ప్రకాశం బాలోత్సవం పోటీలలో సునామి సృష్టించిన స్పందన విద్యాసంస్థలు

## అకాడమిక్ , కల్చరల్ పోటీలలో అవార్డుల పంట.

## పశ్చిమ ప్రకాశానికి వన్నె తెచ్చిన రాచర్ల విద్యార్థినీ విద్యార్థులు.










**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 17**

ప్రకాశం బాలోత్సవం సందర్భంగా ఒంగోలులో ఆదివారం నిర్వహించిన పిల్లల పండుగ పోటీలలో రాచర్ల మండల కేంద్రంలో ఉన్న "స్పందన విద్యాసంస్థల" విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని 13 విభాగాలలో 62 మంది విద్యార్థులు బహుమతులు పంట పండించి జిల్లాలోనే అత్యధిక బహుమతులు సాధించిన విద్యాసంస్థగా నిలిచినట్లు ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పేర్ల.సుధీర్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. స్పందన విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొన్న పోటీలలో డిబేట్, కోలన్న, జానపద నృత్యం (జూనియర్స్) ,బెస్ట్ ఫ్రం వేస్ట్ (జూనియర్స్) వంటి విభాగాలలో మొదటి బహుమతులు సాధించగా, వకృత్వం – తెలుగు (సీనియర్స్), వ్యాస రచన – ఉర్దూ (సీనియర్స్), పద్యం భావం (జూనియర్స్), జానపద నృత్యం (సీనియర్స్) వంటి విభాగాల నందు ద్వితీయ బహుమతులు పొందడంతో పాటు వకృత్వం – ఇంగ్లీష్ (జూనియర్స్), వ్యాసరచన– ఇంగ్లీష్(జూనియర్స్), స్పెల్ బీ (సీనియర్స్), దేశభక్తి గీతాలు (సీనియర్స్) , లఘునాటిక (సీనియర్స్) విభాగల నందు తృతీయ బహుమతి సాధించి జిల్లా యస్.పి. ఏ.ఆర్.దామోదర్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఈదుల హరిబాబు , నిర్వాహకుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, సర్టిఫికేట్లు మెమంటోలు పొందారన్నారు. ఈ సంధర్భంగా పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ పేర్ల.సుధీర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా స్థాయి పోటీలలో సైతం అద్భుత ప్రదర్శన చేసి అత్యధిక బహుమతులు పొందిన విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహించిన వారి తల్లితండ్రులకు ,వివిధ విభాగాలలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన పాఠశాల ఉపాద్యాయినీ ఉపాధ్యాయులకు ధన్యవాదములు తెలిపారు. అకడమిక్ అంశాలతో పాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తాము చేస్తున్న ప్రయత్నాలే ఈ ఘన విజయానికి కారణమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు , ఉపాద్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 42 రోజుల సమ్మెకాలం సమస్యలు పరిష్కరించండి

**– అంగన్వాడి వర్కర్స్ యూనియన్ డిమాండ్**



**కార్పొరేషన్ ఒంగోలు, పెన్ పవర్ ఫిబ్రవరి 17**

గత ప్రభుత్వ పాలనలో అంగనవాడి వర్కర్స్ సమ్మె సందర్భంగా 42 రోజులు పాటు సమ్మె పోరాటం చేశారని, అంగన్వాడి వర్కర్స్ కు సమ్మె కాలంలో సమస్యలు పరిష్కారం చేస్తున్నామని హామీ ఇచ్చారని, వాటికి సంబంధించిన జీవోలు ఇవ్వాలని అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు పి. కల్పన డిమాండ్ చేశారు. అంగన్వాడి వర్కర్స్ గత సమ్మెలో ఇచ్చిన మినిట్స్ కాపీలుకు జీవోలు ఇవ్వాలని, సోమవారం ఒంగోలులోని ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద నిరసన.. ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ధర్నా ను ఉద్దేశించి కల్పన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా ప్రాజెక్టు కార్యాలయాల వద్ద అంగన్వాడి వర్కర్స్ నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు అయిన సమ్మెకాలంలో మినిట్స్ కాపీలకు జీవోలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి టి మహేష్ , సిఐటియు జిల్లా నాయకులు కె.స్వామి రెడ్డి, ఒంగోలు నగర ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు ఏ .పద్మ, కె.ఎమిమా,నాయకులు కే వి సుబ్బమ్మ, నిర్మల ,పద్మ, శేషమ్మ ,సంధ్య ,జ్యోతి రాజేశ్వరి, శోభ , శ్రీదేవి, గౌసియా, కవిత, స్టెల్, జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులతోనే ఉపాధి హామీ పనులు

**– వైఎస్ఆర్ పంచాయతీరాజ్ విభాగం**

**జిల్లా అధ్యక్షులు నన్నే బోయిన రవికుమార్ డిమాండ్**



**కార్పొరేషన్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 17**

జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పనులను కాంట్రాక్టర్ ద్వారా చేసే విధానాలకు స్వస్తి పలికి పంచాయతీ తీర్మానాలు చేసిన చోట నుండి ఉపాధి హామీ కార్మికులతోనే పనులు చేయించాలని అర్ధవీడు మాజీ జడ్పిటిసి వైఎస్ఆర్ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు నన్నే బోయిన రవికుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనులపై హైకోర్టు ఇచ్చిన తీర్పు కాపీను కలెక్టర్ కు అందజేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టర్ ద్వారా పనులు చేయించాలని ప్రయత్నం చేస్తుందని దానిని ముందుగానే పంచాయతీ తీర్మానాలు మండల పరిషత్ తీర్మానాలు జడ్పి తీర్మానం అయిన చోట తప్పనిసరిగా కాంట్రాక్టర్ కాకుండా ప్రజల చేతనే పనులు చేయించాలని హైకోర్టు తీర్పునివ్వడం జరిగిందని తెలిపారు. హైకోర్టు వారి తీర్పుని అమలు చేయవలసినదిగా కలెక్టర్ ను కోరినట్లు పేర్కొన్నారు. పేదలకు ఉపాధి హామీ పథకం వరం లాంటిదని వందరోజుల పని కల్పించి ఎంతో ఆదుకుంటున్న ఈ పథకాన్ని నీరుగార్చకుండా ఉండాలని ఉద్దేశంతోనే కలెక్టర్ దృష్టికి తెచ్చినట్లు తెలిపారు. కలెక్టరుని కలిసిన వారిలో బేస్తవారిపేట జడ్పిటిసి బండ్లమూడి వెంకటరావు, మైనార్టీ నాయకులు ఖాదరవలి, ఆర్ రమేష్ రెడ్డి ఉన్నారు.

# కరాటే పోటీల్లో విజేతలకు సత్కరించిన ఎమ్మెల్యే కందుల దంపతులు

**పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 17**

కరాటే పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి దంపతులు ఘనంగా సత్కరించారు ఆదివారం నాడు అద్దంకి పట్టణంలో జరిగిన కరాటే పోటీల్లో పొదిలి మండలానికి చెందిన ఎర్రం రెడ్డి జై సాయి విష్ణువర్ధన్ రెడ్డి, బాలికల విభాగంలో ఎన్విఎన్ సాయి కీర్తన, అలాగే వెంకట సాయి వంశీ లు మెడల్స్ సాధించారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సోమవారం నాడు మార్కాపురంలోని తన స్వగృహంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, సతీమణి వసంత లక్ష్మి లు కరాటే పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను శాలువాలతో సత్కరించి, స్వీట్లు అందజేసి తమ అభినందనలు తెలిపారు అలాగే భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు ఆయా విద్యార్థులు చేరుకోవాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ వేణు, కుమారుడు మాస్టర్ మాధవ్, ఎర్రం రెడ్డి వెంకట కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వక్ఫ్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలి

**– ముస్లిం ప్రజాసంఘాల డిమాండ్**

**కార్పొరేషన్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 17**

కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లు ను వెనక్కి తీసుకోవాలని పాత వక్ఫ్ విధానాన్నే కొనసాగించి అన్యాక్రాంతం అయిన వక్ఫ్ భూములను కాపాడాలని ముస్లిం ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ముస్లిం ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక పాత కూరగాయల మార్కెట్ సెంటర్ లోని మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ సెంటర్ లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ముస్లిం ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు పఠాన్ కరిముల్లా ఖాన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మార్చి పదవ తారీఖునుంచి మొదలుకాబోయే పార్లమెంటు సమావేశాలలో వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకుని వచ్చే ప్రయత్నం చేస్తుందని దీని మీద దేశ వ్యాప్తంగా నిరసనలు పెల్లుబికుతున్నా కూడా కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ చట్టాన్ని ఆమోదింప చేసుకోవాలనే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. ఎన్. డి.ఏలో భాగస్వామ్యం ఉన్న మన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం తీసుకు రాబోయే చట్టాన్ని ఆమోదించకూడదని ఆయన కోరారు. ముస్లిం సంఘాల నాయకులు, న్యాయవాది కరిముల్లా మాట్లాడుతూ ఎన్నికల కు ముందు ముస్లింలకు పెద్దన్నగా ఉంటానని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకునే సమయం వచ్చిందని ముస్లిం మనోభావాలను గౌరవించాలని, వక్ఫ్ సవరణ బిల్లు ఓటింగ్ లో




పాల్గొన్నకుండా వున్నా కూడా బిల్లు పార్లమెంటు లో వీగిపోతుందని పేర్కొన్నారు. గత ఎన్నికలలో ముస్లింలు పెద్దఎత్తున తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి గెలిపించారని ముస్లింలకు ఆపద వచ్చినప్పుడు అండగా ఉండాల్సిన అవసరాన్ని సయ్యద్ ఇస్మాయిల్, షేక్ మహ్మద్ రఫీ, సయ్యద్ హుస్సేన్ లు అభిప్రాయ పడ్డారు. వక్ఫ్ సవరణ బిల్లు కు నిరసిస్తూ జరిగిన కార్యక్రమం ముస్లిం సంఘాలు ఆవాజ్, ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి, ముస్లిం సంక్షేమ సంఘాల తరపున నాయకులు షేక్ అమీర్,మహమ్మద్ ఆషిక్, పఠాన్ మసూద్ ఖాన్ ,పఠాన్ రహమాన్ ఖాన్, షేక్ షబ్బీర్,షేక్ రహమాన్, సయ్యద్ హుస్సేన్ (గోరే) తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారంపై దృష్టి సారించాలి

**-అధికారులకు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశం**





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 17**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చే అర్జీలపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాల కృష్ణ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ హాలులో నిర్వహిణచిన మీ కోసం కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. మొత్తం 243 అర్జీలు వచ్చాయి. వీటిని ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన ఆదేశించారు. మీ కోసం కార్యక్రమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో అర్జీదారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ప్రతి ఒక్క అర్జీ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వాటికి అర్థవంతమైన సమాధానం ఇస్తూ పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. వచ్చిన అర్టీలను నిర్దేశించిన గడువులోపు పరిష్కరించాలని ఎట్టి పరిస్థితిల్లోనూ అర్జీలు పెండింగ్ ఉండరాదని అధికారులకు స్పష్టం చేశారు. అధికారులు ప్రతి రోజు లాగిన్ అయి ఆన్ లైన్ లో వచ్చిన వినతులను చూడాలని అలాగే వచ్చిన అర్టీలకు సరైన పరిష్కారం చూపుతూ ఓపెన్ కేసులు రాకుండా చూడాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ చిన ఓబులేసు, డిప్యూటి కలెక్టర్లు జాన్సన్, పార్థసారథి, వరకుమార్, విజయజ్యోతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల వేతనాల చెల్లింపులు, నిర్వహణ మున్సిపల్ శాఖకే పూర్తి బాధ్యతలు అప్పగించాలి

**– ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ సయ్యద్ యాసిన్ డిమాండ్**







**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఫిబ్రవరి 17**

కూటమి ప్రభుత్వం అప్కాస్ రద్దు పరుస్తూ మున్సిపల్ శాఖనే ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగ కార్మికుల బాధ్యత ఉంటుందని స్పష్టంగా ప్రభుత్వం ప్రకటించాలని ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ సయ్యద్ యాసిన్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నా మునిసిపల్ నాయకుడు నాసర్ వలి అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సయ్యద్ యాసిన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆప్కాస్ రద్దు పరుస్తూ మున్సిపల్ శాఖనే ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగ కార్మికుల బాధ్యత ఉంటుందని చెప్పినప్పటికీ స్పష్టమైన హామీ ఇవ్వకపోవడంతో అయితే వీటిని ప్రవేట్ వ్యక్తులకు అంటే బడా కంపెనీలకు వారి ఏజెన్సీలకు అప్పజెబుదామనే మంత్రి వర్గ సభ్యుల అభిప్రాయాలు పత్రికల్లో ప్రకటించడం పై ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆందోళన వ్యక్తం చేస్తున్నదన్నారు. ఫిబ్రవరి 24 నుంచి మార్చి 10 వరకు జరగనున్న అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రభుత్వం దృష్టికి కార్మికుల సమస్యలు తీసుకెళ్లి పరిష్కరించుకోవడానికి పోరాటాలు చేయడానికి కార్మికుల సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. అవుట్సోర్సింగ్ పారిశుధ్య ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఇంజనీరింగ్ కార్మికుల వేతనాల పెంపుకై గత సమ్మెలో నాటి ప్రభుత్వంతో అంగీకారమైన అగ్రిమెంట్ మేరకు వేతనాలు పెంచివ్వాన్నారు. పట్టణ జనాభా ప్రాతిపదికన కార్మికులను పెంఛి ఇంజనీరింగ్ ఒప్పంద సిబ్బందికి సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మునిసిపల్ కమీషనర్ డానియల్ జోసేఫ్ కు అందచేశారు. కార్యాక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఖాసింవలి, చియాద్రి, అశోక్, ఆలూరి కోటయ్య, గంగవరపు కిరణ్, చింతగుంట్ల శేఖర్, శేషయ్య, సామేలు, మస్తాన్, మధు, ఐజక్, రత్తయ్య, సయ్యద్ తాజుద్దీన్, సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

## బేస్తవారిపేట లోని జిపిఎస్ వ్యాధిబాధితుడిని పరామర్శించిన

# డిఎం అండ్ హెచ్ ఓ వెంకటేశ్వర్లు

### జీబీఎస్ వ్యాధి పై ప్రజలు భయపడాల్సిన అవసరం లేదు







**బేస్తవారిపేట,పెన్ పవర్ ఫిబ్రవరి 17:**

గిద్దలూరు నియోజకవర్గం లోని కొమరోలు మండలం అలసందల పల్లె గ్రామానికి చెందిన ఓ మహిళ గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో జిపిఎస్ వ్యాధి సోకడంతో మృతి చెందింది. ఆ మహిళ మృతి తో అప్రమత్తమైన ప్రభుత్వం గత రెండు నెలల నుండి జిల్లాలలో వైద్య చేయించుకున్న వారి యొక్క వివరాలను సేకరించాలని ప్రభుత్వం జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులు సిబ్బంది ఆదేశించింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు గత రెండు నెలల నుండి పెరాలసిస్ లాంటి వ్యాధి సోకి చికిత్స పొందినటువంటి వారి వివరాలను సేకరించాలని జిల్లాలోని ప్రభుత్వ వైద్యాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అందుకు స్పందించిన వైద్యాధికారులు బేస్తవారిపేటలోని జిపిఎస్ వ్యాధి గత నెలలోనే సోకినట్లు గుర్తించి అతనికి వైద్య సేవలు అందుతున్నట్లు జిల్లా అధికారులకు బేస్తవారిపేట వైద్యాధికారులు సమాచారం అందించారు. అందుకు స్పందించిన జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వర్లు సోమవారం బేస్తవారిపేట బీసీ కాలనీలో జనవరి నెల 8వ తేదీన ఈ వ్యాధికి గురై గుంటూరు జి జి హెచ్ లో చికిత్స పొంది ప్రస్తుతం ఇంటిలో ఫిజియోథెరపీ చేయించుకుంటున్న గద్దె లీలా కృష్ణ గృహానికి వెళ్లి వైద్యం తీసుకున్నటువంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులు పరామర్శించి జీబీఎస్ వ్యాధి పట్ల ప్రజలెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. జీబీఎస్ అంటు వ్యాధి కాదని,ఈ వ్యాధికి అన్ని ఆస్పత్రుల్లో మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎవరికైనా వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలని, ఈ వ్యాధి పట్ల ప్రజల్లో ఉన్న అపోహలు వైద్యుల గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేసి ఈ వ్యాధిపై అపోహలు తొలగించాలని తెలిపారు. గ్రామపంచాయతీ అధికారులు బీసీ కాలనీలో పరిసరాల్లో శుభ్రం చేశారు. బెస్తవారిపేట ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ తావు నాయక్ ఈ ప్రాంతంలోని నీటి నమూనాలను సేకరించి పరీక్షలకు పంపిస్తున్నట్లు తెలిపారు.వ్యాధి బాధిత కుటుంబాన్ని స్థానిక ఎంపీడీవో రంగనాయకులు, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ముద్దుల ప్రేమానంద్, వైద్యాధికారులు పృథ్వీరాజ్ , పూసలపాడు వైద్యాధికారి రాహుల్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ధారా వారి కుంటలో నివాసితులకు పట్టాలు మంజూరు చేయాలి

- సిఐటియు డిమాండ్



**కార్పొరేషన్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 17**

గత 25 సంవత్సరాలుగా మున్సిపల్ పారిశుధ్య కార్మికులు నివాసముంటున్న ధారా వారి కుంటలోని స్థలాలకు పట్టాలు మంజూరు చేయాలని సిఐటియు నాయకులు తంబి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒంగోలు నగరంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద మున్సిపల్ పారిశుద్ధ కార్మికులతో కలిసి సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా మునిసిపల్ పారిశుధ్య కార్మికులు 27 డివిజన్ లోని తూర్పు కమ్మ పాలెం పక్కన గల ధారావారికుంటలో గుడిసెలు వేసుకుని నివాసముంటున్నారని మౌలిక వసతులు కూడా లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అనేకసార్లు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎక్కడైతే పేదలు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారో అక్కడే వారికి నివేశన స్థలాలు పట్టాలు ఇవ్వాలని నిర్ణయించారని అందుకు అనుగుణంగా ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు స్పందించి వెంటనే పారిశుధ్య కార్మికులకు పట్టాల మంజూరు చేయాలని కోరారు. ధర్నా అనంతరం ఒంగోలు మండల ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు చీకటి శ్రీనివాసరావు, కొర్రపాటి శ్రీనివాసరావు, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలి

- జాయింట్ కలెక్టర్ కు డిజెఎఫ్ వినతి



**కార్పొరేషన్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 17**

జర్నలిస్టుల సంక్షేమ నిధి ఏర్పాటు చేసి, ఒంగోలు లో శాశ్వత ప్రెస్ క్లబ్ ను ఏర్పాటు చేయాలని సోమవారం ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమంలో ఏపీ డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫోరం సభ్యులు కలిసి జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం ను అందజేశారు. మన్యం జిల్లాలో విలేకరిపై దాడిని డి జె ఎఫ్ సభ్యులు ఖండించారు.రాష్ట్రంలో జరుగుతున్న జర్నలిస్టులపై దాడులను అరికట్టాలని, దాడి చేసిన వారిపై కఠిన చర్యలను తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీజేఎఫ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు నూకతోటి రవికుమార్, బొడ్డు శ్రీనివాసులు, లంకా.రాజు, అశోక్, ఊబ్బా అశోక్, సంజీవరావు, షేక్ నసీర్, ప్రతాప్, బెంజిమెన్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ పాఠశాలలు బాలల ఆరోగ్యానికి నిలయాలు

- చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఫిబ్రవరి 17**

స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని దేవాంగనగర్ ప్రభుత్వ ఉర్దూ పాఠశాలలో కనిగిరి పురపాలక సంఘం, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం స్వచ్ఛతా కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఆవరణంలో, చుట్టు పక్కల ప్రాంతంలో శుభ్రం చేసి పిచ్చిచెట్లు తొలిగించారు. పాఠశాలలో పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్న కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ స్వచ్ఛ పాఠశాలు బాలల ఆరోగ్యానికి నిలయాలు అని అన్నారు. పరిసరాల పరిశుభ్రత మన ఆరోగ్యానికి భద్రతని, విద్యార్థి దశనుండే పరిసరాల పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవడం వలన భవిష్యత్తులో మంచి వాతావరణంలో జీవిస్తారని అన్నారు. ఈసందర్బంగా పిల్లలకు పరిసరాల పరిశుభ్రత, చేతులు కడుక్కోవడం, మంచి నీరు పొదుపుగా వాడడం, నీటి వినియోగం, భోజనానికి ముందు, తర్వాత చేతుల శుభ్రతపై అవగాహన కలిగించారు. ఈసందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాలకు నీటి సౌకర్యం కల్పించాలని కోరగా వెంటనే స్పందించిన చైర్మన్ సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా తెలియపరచి వెంటనే నీటి సౌకర్యం కల్పిస్తామని తెలియజేసారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దీవెన, ఉపాధ్యాయులు ఆదిలక్ష్మి, షహనాజ్, శానిటరీ సెక్రెటర్ కాశిరాజు, ఎనిమినిటీ సెక్రెటర్ షంషీర్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవకుమార్, విద్యార్థులు, స్వచ్ఛత అంబాసిడర్ లు తదితరులు పాల్గొన్నారు.

# నో హెల్మెట్.. నో పెట్రోల్..

### పెట్రోల్ బంకుల యజమానులు నిబంధనలు పాటించాలి.

### భీమా నాయక్ పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్.

**పెన్ పవర్, పామూరు, ఫిబ్రవరి17**

నో హెల్మెట్.. నో పెట్రోల్.. పెట్రోల్ బంకుల యజమానులు నిబంధనలు పాటించాలని పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్ అన్నారు. సోమవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో సీఐ. భిమానాయక్ స్థానిక ఎస్ఐ. కిషోర్ బాబు తో పాటు పెట్రోల్ బంక్ యజమానులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో సీఐ. భీమా నాయక్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా వస్తే వాహనాలలో పెట్రోల్ పోయావద్దని అన్నారు. నో హెల్మెట్ – నో పెట్రోల్ అనే నిబంధనలు పెట్రోల్ బంక్ యజమానులు పాటించాలని ఆయన కోరారు. పెట్రోల్ బంక్ యజమానులు ట్రాఫిక్ నిబంధనల బోర్డులను ప్రదర్శించి వాహనదారులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ద్విచక్ర వాహన దారుడు హెల్మెట్ తప్పక ధరించాలి. కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని, రోడ్డు దాటడానికి సురక్షితమైన ప్రదేశాన్ని ఎంచుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడప కూడదు. సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపరాదు. అతివేగం ప్రమాదకరం, రోడ్డు మూల మలుపు తిరిగే తప్పుడు జాగ్రత్తగా వహించాలి. నిర్లక్ష్యంగా వాహనాలు నడపరాదు. నో హెల్మెట్ నో పెట్రోల్ అనే స్లోగన్స్ ను సర్కిల్



పరిధిలోని అన్ని పెట్రోల్ బంకుల్లో ఏర్పాటు చేయాలని సీఐ. భీమ నాయక్ సర్కిల్ అన్నారు. బడ్డీ బంకుల్లో పెట్రోల్ బాటిల్ల లో పోసి రోడ్ల మీద పెట్టి అమ్ముతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అలా అమ్మడం నేరం ఎవరైనా అలా అమ్మితే వారిపై చర్యలు తీసుకుంటామని సీఐ. భీమా నాయక్ హెచ్చరించారు.

## సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేయాలి



**బేస్తవారిపేట, పెన్ పవర్ ఫిబ్రవరి 17**

అంగన్వాడి కేంద్రంలో పనిచేస్తున్న టీచర్లను ఆయాల సమస్యల పట్ల సుప్రీంకోర్టు ఆదేశాలను ప్రభుత్వం అమలు చేయాలని కోరుతూ బేస్తవారిపేట సిడిపిఓ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ కనీస వేతనం 26వేల రూపాయలు పెంచాలని, రాష్ట్రంలో ఉన్న మినీ; అంగన్వాడీలను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్ట విధివిధానాల రూపొందించి అమలు చేయాలన. అంగన్వాడీ కార్యకర్తల న్యాయపరమైన తొమ్మిది డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరుతూ ధర్నా నిర్వహించారు.; అనంతరం తమ డిమాండ్లతో కూడిన; వినతి పత్రాన్ని సిడిపిఓ పర్వీన్ బేగం కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు; సిఐటియు నాయకులు ఎస్ కె అన్వర్, అంగన్వాడి నాయకురాళ్లు నాగమణి, భారతి, రామలక్ష్మి ,రమాదేవి, నాగేశ్వరి,ఫాతిమా, హుస్సేన్ బి లలిత కుమారి మరియు అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మేము సైతం అంటూ ముందుకు వచ్చిన షంషూర్ బ్రదర్స్

### ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి .25.000 విరాళం అందజేసిన షేక్ షంషూర్ బ్రదర్స్



**పెన్ పవర్, పామూరు, ఫిబ్రవరి17**

ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి, ఫ్లోరైడ్ పీడితుల సహాయార్థం డయాలసిస్ సెంటర్ ఆధునీకరణ కోసం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి రూ. 25.000 విరాళం అందజేసిన షేక్ షంషూర్ బ్రదర్స్ సోమవారం పట్టణ ప్రముఖ పారిశ్రామికవేత్త షేక్ బాలే రహంతూ సాహెబ్ కుమారులు షేక్ షంషూర్ హాజీ గౌస్ లు రూ. 25.000 విరాళం అందించారు. కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి నివాసంలో అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ఫ్లోరేడ్ మహమ్మారిని తరిమి వేయుటకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని, కనిగిరి ప్రాంతాన్ని ఫ్లోరైడ్ రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ఈ ఫ్లోరైడ్ మహమ్మారిని పారద్రోలుటకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని 25 వేలు విరాళం ఇచ్చినదాత షేక్ షంషూర్ హాజీ గౌస్ లను ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి అభినందించారు. అనంతరం షంషూర్ బ్రదర్స్ మాట్లాడుతూ కనిగిరిలోని ప్రభుత్వ వైద్యశాలను వసతుల్లో కార్పొరేట్ వైద్యశాలకు దీటుగా సిద్ధం చేస్తున్న కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అభినందనీయుడని, ఆయన సేవలను మెచ్చి డాక్టర్ ఉగ్ర నేతృత్వంలో కనిగిరి నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధి సాధించడం ఖాయమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు యారవ శ్రీనివాసులు, జిల్లా టిడిపి కార్యవర్గ సభ్యులు సయ్యద్ అమీర్ బాబు, మండల ముస్లిం మైనార్టీ నాయకులు షేక్.గౌస్ బాషా, పట్టణ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు కావేరి రసూల్ తదితరులు ఉన్నారు.

### నేడు అర్ధవీడులో

# ప్రజా దర్బార్

**అర్ధవీడు, పెన్ పవర్ , ఫిబ్రవరి 17**

అర్ధవీడు మండల ప్రజా సమస్యలను పరిష్కారం చేసేందుకు 18వ తేది మండల ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల ఎంపీడీఓ నరసయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. మండల ప్రజలు ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొని తమ సమస్యలను ఆర్జీ రూపంలో అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు.

# ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత



**కార్పొరేషన్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 17**

ఒంగోలు బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో పశుపతీశ్వర స్వామి వారి ఆలయ పునర్నిర్మాణం కోసం గూనేపూడి వాస్తవ్యులు పాపిరాజు వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం వారి కుమారులు వెంకటరమణ రావు .. రాంబాబు సోమవారం ఒక లక్ష 116 రూపాయల విరాళాన్ని దేవస్థాన కమిటీ సభ్యులు మైనంపాటి సాయికుమార్ కు అంద చేసారు. బొమ్మరాజు సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాలోత్సవములో స్ప్రింగ్ బోర్డు స్కూలు విద్యార్థుల ప్రతిభ



**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 17**

ఒంగోలు లోని పి వి ఆర్ గ్రౌండ్స్ లో ఆదివారం నిర్వహించిన ప్రకాశం బాలోత్సవము ద్వితీయ పిల్లల పండుగ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి సుమారు 5 వేల మంది విద్యార్థులు తమ నైపుణ్యాలను కనబరిచేందుకు పోటీ పడ్డారు. ఈ పోటీల్లో స్ప్రింగ్ బోర్డు స్కూలు , ఇండో హై స్కూల్ విద్యార్థులు వివిధ విభాగాలలో పాల్గొని బహుమతులు గెలుపొందారు. ఎస్సే రైటింగ్, స్పెల్ బీ పోటీల్లో అస్మా తబస్సుం మొదటి బహుమతి గెలుపొందగా, మెమరీ టెస్ట్ పోటీల్లో జహియ అంజుం, ఈనోష్ , మాన్విత్ కార్తీ ద్వితీయ బహుమతి గెలుపొందారు. విజేతలను అభినందించడానికి నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ మైనారిటీ న్యాయశాఖ మంత్రి ఎస్ ఎండి ఫరూక్ తనయుడు నంద్యాల జిల్లా టీడీపీ యువనాయకులు ఎస్ ఎమ్ డి ఫిరోజ్ మాట్లాడుతూ పిల్లలు చదువుతో పాటు అన్ని రంగాలలో రాణించాలని, గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ప్రతీ పోటీలలో పాల్గొనాలని, తల్లిదండ్రులకు , పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని, పిల్లలు మొబైల్ ఫోన్ వాడకం తగ్గించి బాగా చదివి రాబోయే పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కొరసరు. పాఠశాల కరస్పాండెంట్ డా. జె. వి. నారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు బహుమతులు అందించి వారిని ప్రోత్సహించడానికి విచ్చేసిన ఫిరోజ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. వచ్చే సంవత్సరం మరిన్ని విజయాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ చైతన్య, ప్రిన్సిపల్ శ్వేత, విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి



**పొన్నలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 17**

మండలంలోని ముళ్లమూరివారపాలెం గ్రామం వెళ్ళు మార్గంలో ఎస్సై కె అనూక్ ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని వారికి హెల్మెట్ పై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం వలన తలకు ఎటువంటి ఇబ్బందులు కలుగవని, ప్రాణాపాయం జరగదని అన్నారు. కావున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. ద్విచక్ర వాహనాలకు సంబందించిన పత్రాలను కూడా వాహనంలో ఉంచుకోవాలని, డ్రైవింగ్ లైసెన్స్ కూడా తప్పనిసరిగా ఉండాలని, ఆలా లేకపోతె వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వాహనాలను సీజ్ చేయవలసి వస్తుందని అన్నారు. అలాగే ఆటోలు పొగాకు ట్రాక్టర్ లు ఎక్కువ మంది మనుషులను తీసుకవేళ్తున్నారని ఆలా వెళ్లడం వలన ప్రమాదాలు సంభవిస్తే ప్రాణ నష్టం జరుగుతుంది అని అన్నారు. కావున పరిమితికి మించి మాత్రమే తీసుకొనివెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వాహనదారులు పాల్గొన్నారు.

# జిబిఎస్ వైరస్ అంటువ్యాధి కాదు

**ఒకరి నుంచి ఒకరికి సంక్రమించదు.**

**ప్రజలు ఆందోళనకు అపోహలకు గురికావద్దు.**

**జిబిఎస్ వ్యాధికి పూర్తిస్థాయి చికిత్స ఉన్నది.**

**వ్యాధి సోకిన వారు చికిత్స తో100% రికవరీ అవుతారు.**

**ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా జిబిఎస్ వ్యాధిగ్రస్తులకు 80,000 వరకు ఉచితంగా వైద్య సౌకర్యం.**

**బైర్ల కమలమ్మకు దీర్ఘ కాల వ్యాధులు ఉన్నందువల్ల శరీరము చికిత్సకు సహకరించక మృతి చెందింది.**

**లక్ష మందిలో ఒకరికి సంక్రమించే అరుదైన వ్యాధి.**

**అలసందలపల్లి ను సందర్శించి మృతి చెందిన కమలమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డి వెంకటేశ్వర్లు.**










**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 17.**

జి బి ఎస్ వైరస్ అంటువ్యాధి కాదని ,ఒక వ్యక్తి నుంచి మరొక వ్యక్తి గాని ,ఒక కుటుంబం నుంచి మరో కుటుంబానికి గాని సంక్రమించదని అందువల్ల ప్రజలు జిబిఎస్ వ్యాధి పట్ల ఎలాంటి భయాందోళనకు ,అపోహలకు గురికావద్దని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డి వెంకటేశ్వర్లు తెలిపారు. కొమరోలు మండలం అలసందల పల్లె గ్రామానికి చెందిన బైర్ల కమలమ్మ అనే 50 సంవత్సరాల మహిళ జిబిఎస్ వ్యాధికి గురై గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే. ఆ సందర్భాన్ని పురస్కరించుకొని అలసందులపల్లి గ్రామాన్ని సందర్శించి కమలమ్మ కుటుంబాన్ని పరామర్శించడంతోపాటు గ్రామస్తులకు జిబిఎస్ వ్యాధి పట్ల అవగాహన కల్పించి వారిలో కలిగిన ఆందోళనలను, అపోహలను తొలగించుటకు వీలుగా సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డి వెంకటేశ్వర్లు అలసందలపల్లి గ్రామాన్ని సందర్శించారు. ఆ సందర్భంగా ఆ గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్న రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని షేక్ రజాత్ బాను ను అడిగి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మృతురాలు కమలమ్మ ఇంటి వద్దకు వెళ్లి కమలమ్మ మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. ఆ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. అనంతరం ఆయన గ్రామంలో వీధి వీధి తిరిగి ప్రజలకు జిబిఎస్ వ్యాధిపై అవగాహన కల్పించి ధైర్యం చెప్పారు .కాగా గ్రామంలో గత మూడు రోజులుగా జరుగుతున్న శానిటేషన్, క్లోరినేషన్ పనుల పట్ల జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి వెంకటేశ్వర్లు సంతృప్తి వ్యక్తం చేస్తూ ఎంపీడీవో మస్తాన్వలి ,ఈ ఓ ఆర్ డి బ్రహ్మయ్య ,పంచాయతీ కార్యదర్శి కటారు రమణ తదితర సిబ్బందిని అభినందించారు. అనంతరం పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిబిఎస్ అంటువ్యాధి కాదని ,ఒకరి నుంచి ఒకరికి కానీ ,ఒక కుటుంబం నుంచి మరొక కుటుంబానికి కానీ సంక్రమించే వ్యాధి కాదని అన్నారు. అందువల్ల ప్రజలు ఎలాంటి భయాందోళనలకు ,అపోహలకు గురికావాల్సిన అవసరం లేదని తెలిపారు .కమలమ్మ ఈనెల రెండవ తేదీన అనారోగ్యానికి గురికావడంతో గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఆమెను మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని, ఆ సందర్భంగా వైద్యుల అక్కడ ఆమెకు మెరుగైన వైద్యం అందించారన్నారు .జిబిఎస్ వ్యాధి సంక్రమించినట్లుగా నిర్ధారణ కావడంతో కమలమ్మకు మరింత ఖరీదైన వైద్యం అందించారని పేర్కొన్నారు. అయితే ఆమెకు దీర్ఘకాలిక వ్యాధులైన షుగర్ ,బీపీ ఉన్నందువల్ల వాటితో శరీరం లో శక్తి తగ్గిందని, నరాల బలహీనత ఉండిందని ఈ కారణాల వలన జిబిఎస్ వ్యాధికి అందిస్తున్న చికిత్సకు ఆమె శరీరం సహకరించకపోవడంతో మృతి చెందిందని తెలిపారు. జిబిఎస్ వ్యాధికి సంపూర్ణ చికిత్స ఉన్నదని ,వ్యాధి సోకిన వారు ఎలాంటి పరిస్థితుల్లో కూడా మృతి చెందే అవకాశం చాలా తక్కువ అని, నూరు శాతం రికవరీ అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆయన తెలిపారు. లక్ష మందిలో ఏ ఒక్కరికి మాత్రమే జిబిఎస్ వ్యాధి సంక్రమించే అవకాశం ఉన్నదని తెలిపారు. అయితే ఎన్టీఆర్ వైద్య సేవల పథకం ద్వారా జిబిఎస్ వ్యాధి సోదిన రోగికి 80,000 విలువగల వైద్యం ఉచితంగా అందిస్తారని ఆయన పేర్కొన్నారు. వారం ముందు నుంచి జ్వరం రావడం ,శరీరంలో నీరసం ఏర్పడడం ,కండరాలు ,ఎముకల నొప్పులు రావడం ,నడవడానికి పనిచేయటానికి ,బరువులు ఎత్తడానికి శరీరం సహకరించకపోవడం విరేచనాలు అవుతూ ఉండటం లాంటి లక్షణాలు ఉన్నవారు ఎలాంటి ఆలస్యం, నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఇక పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ,తాగేనీటిలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, సాధ్యమైనంత వరకు బోర్ నీటిని కాచి వడపోసి చల్లార్చి తాగటం శ్రేయస్కరమని ఆయన తెలిపారు. తాగే నీటి తీసుకుంటున్న ఆహార పదార్థాల వలన జి బి ఎస్ వ్యాధి సంక్రమించదని ,జి బి ఎస్ ఒక రకమైన వైరస్ అని, అరుదుగా సోకుతుందని స్పష్టం చేశారు. ప్రజల భయాందోళనలు, అపోహలను తొలగించేందుకు గ్రామంలో మరికొన్ని రోజులపాటు మెడికల్ క్యాంపు కొనసాగుతుందని, అందువల్ల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆ కార్యక్రమంలో ఉప ఆరోగ్య వైద్యాధికారిని పద్మావతి, కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్వలి, ఈ ఓ ఆర్ డి బ్రహ్మయ్య ,దద్దవాడ పంచాయతీ కార్యదర్శి కటారు రమణ, వీఆర్వో రంగనాయకులు, రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు రజాత్ భాను, హసీనా ఆరా, రాజుపాలెం వైద్య ఆరోగ్యశాఖ పీహెచ్ఎన్ రజిని, సిహెచ్ఓ రవికిరణ్ ,ఏఎన్ఎం లక్ష్మి తదితర సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల పట్ల గౌరవంగా వ్యవహరించాలి

## - మహిళా పోలీస్ సిబ్బందికి దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ దామోదర్



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 17**

మహిళలు,పిల్లలు భద్రతను మరింత బలోపేతం చేయటమే లక్ష్యంగా సోమవారం జిల్లాలోని మహిళా ఎస్సైలు, సిబ్బందితో జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ పోలీస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి పోలీస్ స్టేషన్లకు వచ్చే మహిళా ఫిర్యాదుదారుల పట్ల పాటించవలసిన ప్రవర్తన, ఫిర్యాదుల స్వీకరణ, వాటి సత్వర పరిష్కారం తదితర అంశాలపై పలు సూచనలు తెలియచేసారు. ముఖ్యంగా ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్లో ఉమెన్ హెల్ప్ డెస్క్ (మహిళా సహాయక కేంద్రం) వద్ద హెడ్ కానిస్టేబుల్/మహిళా కానిస్టేబుల్ ఉండాలని, ఫిర్యాదు చేయటానికి వచ్చే మహిళల పట్ల పోలీసులు గౌరవంగా, మర్యాదగా మాట్లాడాలని, స్నేహపూర్వకంగా ఎలా వ్యవహరించాలో జిల్లా ఎస్పీ సిబ్బందికి సూచించారు. మహిళలను గౌరవంగా సంబోధించే వాతావరణం కల్పించాలని, తద్వారా మహిళలు తమ సమస్యను నిర్భయంగా, ధైర్యంగా చెప్పడానికి అవకాశం ఉంటుందని, వారు చెప్పే వివిధ రకాల సమస్యలను సావధానంగా విని, వాటిని వెంటనే పై అధికారులకు తెలియచేయాలని, మహిళలపై జరిగే నేరాలను అత్యంత ప్రాధాన్యతగా పరిగణించాలని, వారి ఫిర్యాదులను త్వరితగతిన విచారించి తగిన సాక్ష్యాలు సేకరించాలని, వారి ఫిర్యాదులు త్వరితగతిన పరిష్కరించి న్యాయం జరిగేలా చూడాలన్నారు. మహిళల భద్రతే మన లక్ష్యమని, వారి భద్రతకు అనుగుణంగా పోలీసు సిబ్బంది పని చేయాలన్నారు. బాధితులకు అండగా నిలిచి అవసరమైన అన్ని సేవలు అందించాలన్నారు. "సఖి వన్ స్టాప్ సెంటర్" లో పోలీసు, వైద్య, న్యాయ, మహిళా శిశు సంక్షేమ విభాగాలకు చెందిన సిబ్బంది ఉంటారని, అక్కడ మహిళలకు ఎటువంటి సహాయం కావాలన్నా సంప్రదించవచ్చునన్నారు. సహాయం కొరకు వచ్చిన బాధిత మహిళలు ఉండేందుకు అన్ని సదుపాయాలు ఉంటాయన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, డిసిఆర్బి సిఐ దేవ ప్రభాకర్, టౌన్ మహిళా ఎస్సైలు, రజియా సుల్తాన, అనిత, సువర్ణ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్ధవీడు మండల ఆర్యవైశ్య నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక





**అర్ధవీడు, పెన్ పవర్, ఫిబ్రవరి 17**

అర్ధవీడు మండలం ఆర్యవైశ్య నూతన కమిటీ ఎన్నిక అర్ధవీడు శ్రీ కోదండ రామస్వామి దేవాలయం నందు జిల్లా ఎన్నికల అధికారుల సమక్షంలో మువ్వల శ్రీనివాసులు, బొంతల సుధీర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా మోదాల సుధాకర్ రావు (అర్ధవీడు) , ప్రధాన కార్యదర్శిగా మోదాల శ్రీనివాసరావు (అర్ధవీడు), గౌరవ అధ్యక్షులుగా గోళ్ళ వెంకట నారాయణ (మొహిద్దీన్ పురం), ఉపాధ్యక్షులుగా టంగుటూరి ఆంజనేయులు (పాపినేనిపల్లి ), సంయుక్త కార్యదర్శి గూటూరి రంగరత్నం (పాపినేనిపల్లె), కోశాధికార్శిగా పాదర్తి చంద్రశేఖర్ (అర్ధవీడు) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కౌన్సిలర్లుగా కాలువ నాగేంద్ర ప్రసాద్ (అర్ధవీడు), మోదాల రమేష్ (పాపినేనిపల్లె), జిల్లా కౌన్సిలర్లుగా పెరుమాళ్ళ సుబ్రహ్మణ్యం (గన్నెపల్లి), టంగుటూరి అశోక్ (పాపినేనిపల్లె) తాళ్లపల్లి వెంకటేశ్వర్లు (అర్ధవీడు), మోదాల సాయిరాం (పాపినేనిపల్లె) , మోదాల నరేంద్ర కుమార్ (పాపినేనిపల్లె) , పాదర్తి వెంకటేశ్వర్లు(దొనకొండ), గూటూరి రంగమోహన్ (పాపినేనిపల్లె) , యక్కలి సత్యనారాయణ (బొమ్మిలింగం) , పెరుమాళ్ళ వెంకట రమణ ( గన్నెపల్లి) లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్యవర్గ సభ్యులుగా గూటూరి బాబు (పాపినేనిపల్లి), వెలుగూరి శ్రీనివాసులు (అర్ధవీడు), కాకుమాని బ్రహ్మం ( మొహిద్దీన్ పురం), సముద్రాల బ్రహ్మయ్య ( వెలగలపాయ) , తాళ్లపల్లి శ్రీనివాసులు (అర్ధవీడు), మోదాల రాం ప్రసాద్ (పాపినేనిపల్లె), సిహెచ్ రంగనాధరావు (అర్ధవీడు), మారెళ్ళ సుబ్బరత్నం (మాగుటూరు) , కొత్త అప్పారావు (అర్ధవీడు), గోళ్ళ శంకరయ్య (మొహిద్దీన్ పురం), మాకా వెంకట సుబ్బయ్య (పెద్ద కందుకూరు) లను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధ్యక్షులు మోదాల సుధాకర్ రావు తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, టిడిపి నేతలు



**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 17.**

కొమరోలు మండలం నరసింహుని పల్లె గ్రామంలో సోమవారం జరిగిన వివాహ వేడుకల కార్యక్రమానికి హాజరైన గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ,కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. నరసింహుని పల్లి గ్రామానికి చెందిన జి పోలిరెడ్డి కుమారుడు నరేంద్రా రెడ్డి ,కల్పనల వివాహ మహోత్సవం సోమవారం నరసింహుని పల్లెలోని పోలిరెడ్డి నివాసగృహంలో రంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఆ కార్యక్రమానికి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక రెడ్డి తో పాటు పలువురు టిడిపి నేతలను ఆహ్వానించారు .ఆ మేరకు సోమవారం గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక రెడ్డి ,కొమరోలు మండల టిడిపి సీనియర్ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి ,కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొనేని వెంకటేశ్వర్లు యాదవ్, తదితర నేతలు కార్యకర్తలు వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు .ఆ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక రెడ్డి తోపాటు ముత్తుముల సంజీవరెడ్డి, బోనిని వెంకటేశ్వర్లు యాదవ్, తదితరులు నూతన వధువుల తలలపై అక్షింతలు తల్లి ఆశీర్వదించారు. ఆ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ నిండు నూరేళ్లు చల్లగా జీవించాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు .ఆ కార్యక్రమంలో పోలిరెడ్డి ఏర్పాటుచేసిన ఫలహార విందు కార్యక్రమంలో ఎమ్మెల్యే, టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. తమ ఆహ్వానం మేరకు తమ కుమారుని వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కి ,కొమరోలు నాయకులు సంజీవరెడ్డి, బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ , టిడిపి నేతలకు పోలిరెడ్డి దంపతులు ధన్యవాదాలు తెలిపారు.

# భయాన్ని వీడండి.. విజయాన్ని సాధించండి

**- భారం లేని చదువులు, ఒత్తిడి లేని పరీక్షలు కావాలి**

**- వి సైమన్ విక్టర్, ఒంగోలు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి, ఇంటర్మీడియట్ విద్య**

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 17**

ప్రస్తుత సమాజంలో నెలకొన్న అనారోగ్యకరమైన పోటీ, తల్లిదండ్రులు తమ పిల్లల చదువుల పై పెట్టుకున్న ఆశలు, వారి అంచనాలు, పిల్లల మానసిక బలం, విషయ గ్రహణ శక్తి సామర్థ్యాలతో నిమిత్తం లేకుండా వారికి ఒక్కాలను నిర్దేశించడం వంటి కారణాలవల్ల విద్యార్థుల్లో తీవ్రమైన ఒత్తిడి లేతమనసుల్లో తీవ్ర అలజడి చెలరేగుతుంది. ఈ పరిస్థితి విద్యార్థులు తీవ్రమైన నిర్ణయాలు తీసుకునేటంత వరకు వెళ్లడం జరుగుతుంది. ప్రస్తుత సమాజంలో నెలకొన్న ఈ పరిస్థితులు ప్రత్యేకించి టెన్త్, ఇంటర్మీడియట్ విద్యార్థుల్లో చూస్తున్నాం. పరీక్షలకు ముందు, పరీక్షల అనంతరం ఫలితాల వెల్లడి సమయాల్లో విద్యార్థులు ఒత్తిడిని అధిగమించేందుకు ఇంటర్మీడియట్ విద్యా మండలి కార్యదర్శి నిర్దేశించిన మార్గదర్శకావళిని అనుసరించి పలు సూచనలు సలహాలు ఇవ్వాలని భావిస్తున్నాం.



**పరీక్షల హాల్ టికెట్ విషయం లో విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉండదు:**

మార్చి 2025 ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణలో విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా అన్ని చర్యలు, వసతులు ఏర్పాట్లు చేయడం జరిగింది. ప్రైవేటి కళాశాల యాజమాన్యాలు ప్రిన్సిపాల్ ఫీజుల వసూళ్ల పేరిట విద్యార్థులను ఒత్తిడికి గురి చేయవద్దు. ఈ విషయములో ఎటువంటి పిర్యాదులు వస్తే అటువంటి కళాశాల పైన కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించడమైనది.

హాల్ టికెట్ల జారీ సులభతరం, విద్యార్థులు తమ హాల్ టికెట్లను వాట్సాప్ ద్వారా నెట్ సెంటర్ ల ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చు. 9552300009 ద్వారా హాయ్(0) అనే మెసేజ్ ను పంపి హాల్ టికెట్లను నేరుగా పొందవచ్చును. అదేవిధంగా నెట్ సెంటర్ల ద్వారా ఇంటర్మీడియట్ బోర్డ్ వెబ్సైట్ ద్వారా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు వ్రాయుటకు అవసరమైన హాల్ టికెట్లను పొందవచ్చు. ఈ హాల్ టికెట్లపై కళాశాల ప్రిన్సిపాల్ యొక్క సంతకము లేకుండానే నేరుగా పరీక్ష కేంద్రానికి ఈ హాల్ టికెట్ ల తో హాజరు అవ్వవచ్చు. ఈ హాల్ టెకెట్ డౌన్లోడ్ చేసుకునే ప్రక్రియలో గాని లేదా ఇతర సాంకేతిక సమస్యలున్న ఒంగోలులోని ఆర్ బి డి కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ నెంబర్ 08592-281275 ను సంప్రదించవచ్చు.

**ప్రధాని సందేశం:-**

పరీక్షలు సర్వస్వ కాదు. మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫిబ్రవరి 10వ తారీఖున విద్యార్థులతో నిర్వహించిన 'పరీక్ష పే చర్చ" లో మాట్లాడుతూ పరీక్షలను జీవితసర్వస్వంగా చూడొద్దని ఉద్భోధ చేసారు. మార్కుల్లో, ర్యాంకుల్లో తమ పిల్లలను ఇతరుల పిల్లలతో పోల్చడం సరికాదని తల్లిదండ్రులకు సూచించారు. ఒత్తిడి లేని పరీక్షలకు సిద్ధం కావాలన్నా ప్రధానమంత్రి గారి పిలుపును అనుసరిద్దాం. అవిజయము అనేది విజయ సోపానంగా బావించి విద్యార్థులు ముందడుగు వేయాలి. స్నేహపూర్వక వాతావరణం:- విద్యార్థి తన ఆందోళనను తాను ఎదుర్కొంటున్న సమస్యలను ఆత్మీయ స్నేహితులతో పంచుకోవడం ద్వారా పరిష్కరించుకోవచ్చు. విద్యార్థులు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా తల్లిదండ్రుల వద్ద వ్యక్తీకరించే వాతావరణం కల్పించాలి. తాము ఒంటరి కాదనే భరోసాను తల్లిదండ్రులు, అధ్యాపకులు నింపాలి.

**పరీక్ష తప్పినంత మాత్రాన జీవితం లేదనుకోవడం సరికాదు:**

పరీక్షలు అంటే ర్యాంకులు, పరీక్షలు అంటే మార్కులు అనే అపోహ అటు తల్లిదండ్రులలో, ఇటు విద్యార్థుల్లో తొలగిపోవాలి. పరీక్షల్లో తప్పినంత మాత్రాన జీవితం లేదనుకోవడం, భవిష్యత్తు లేదనుకోవడం సరికాదు. ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు నిర్వహణకు మరో 10 రోజుల సమయం ఉంది. ప్రకాశం జిల్లాలోని ప్రభుత్వ రంగంలోని, ప్రైవేట్ రంగంలోని ప్రతి జూనియర్ కళాశాలలో ఒత్తిడిని అధిగమించేందుకు వీలుగా స్ట్రెస్ మేనేజ్మెంట్ పై విద్యార్థులకు అవగాహన కల్పించాలి. పరీక్ష సమయం దగ్గర పడే కొద్ది విద్యార్థుల్లో ఉత్పన్నమయ్యే భయాలను, అపోహలను తొలగించేందుకు తల్లిదండ్రులు అధ్యాపకులు తగు ప్రాధాన్యత ఇవ్వాలి. విద్యార్థులు తాము ఒత్తిడికి గురవుతున్నామని చెప్పినప్పుడు లేదా తెలుసుకున్నప్పుడు ఆ విషయాన్ని తేలిగ్గా కొట్టి పారవేయకుండా వారి ఆవేదనను అభిప్రాయాలను సానుభూతితో విని అర్థం చేసుకోవాలి. వారి సమస్యను సమస్యగా అంగీకరించి ఒత్తిడికి గల కారణాలు తెలుసుకొని పరిష్కారం ఆలోచించాలి.

**విద్యా సంస్థలు పరీక్షా కేంద్రాల్లో ఆహ్లాదకర వాతావరణం**

2025 మార్చి నెల 1వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో పరీక్షలను ఎదుర్కొంటున్న విద్యార్థులు, నిర్వహణ అధికారులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు ముఖ్యమైన కొన్ని అంశాలపై అవగాహన పెంచుకోవలసి ఉంది. ఒత్తిడికి గురికాకుండా, భయం లేకుండా పరీక్షలను ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగే విధంగా పరీక్షల నిర్వహణలో భాగస్వాములయ్యే వారందరూ బాధ్యతతో మెలగాలి. పరీక్షలంటే ఓ శత్రువును ఎదుర్కొన్నట్లుగా కాకుండా తనలో దాగి ఉన్న తెలివితేటలు, విజ్ఞాన ప్రదర్శనకు పరీక్షా కేంద్రాన్ని ఒక వేదికగా మాత్రమే విద్యార్థులు భావించాలి. ఇలాంటి ఆలోచన, వాతావరణం కల్పించుటలో ఇంట్లో తల్లిదండ్రులు, బడిలో అధ్యాపకులు, పరీక్ష హాల్లో నిర్వాహణాధికారులు చిత్తశుద్ధితో ప్రయత్నించాలని ఏ . సైమన్ విక్టర్ ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి, ఇంటర్మీడియట్ విద్య, ప్రకాశం జిల్లా కోరారు.

## పొదిలి పట్టాభిరామస్వామి ఆలయంలో తెలుగుదేశం, జనసేన నాయకుల ప్రత్యేక పూజలు



**పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 17**

పొదిలి పట్టణంలోని గుద్దేటి వారి వీధిలో గల పట్టాభి రామస్వామి ఆలయంలో సోమవారం నాడు తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు ప్రత్యేక పూజలు జరిపారు దేవాలయ ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా ఆయన నాయకులు స్వామి వారిని దర్శించుకుని పూజలు జరిపారు అనంతరం దేశం, జనసేన నాయకులు మాట్లాడుతూ ప్రజలందరూ అష్ట ఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని స్వామివారిని కోరుకున్నట్లు చెప్పారు స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపిన వారిలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్, రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్, సామి రాజా, వెంకటేశ్వర్లు, జనసేన, కాపు సంఘం నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు

## ప్రమాదంలో మృతి చెందిన పేద కూలీల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా**

**పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 17**

మార్కాపురం ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన పేద కూలీలు షేక్ మున్ని, ఏ లక్ష్మీదేవి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు మిర్చి కోతలకు వెళ్లి న మార్కాపురం కు చెందిన కూలీలు తిరుగు ప్రయాణంలో నికరంపల్లి వద్ద ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు మహిళా కూలీలు దుర్మరణం చెందారని సైదా చెప్పారు ప్రభుత్వం మరణించిన కూలీల కుటుంబాల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఒక్కొక్క కుటుంబానికి 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని సైదా డిమాండ్ చేశారు ఇదేవిధంగా ప్రకాశం జిల్లాలోని నాగులుప్పలపాడు మండలంలో జరిగిన ఒక ట్రాక్టర్ ప్రమాదంలో మరణించిన ఆరుగురు కూలీల కుటుంబాలకు గత ప్రభుత్వం ఒక్కొక్క కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించిన విషయాన్ని సైదా ఈ సందర్భంగా గుర్తు చేశారు రెక్కాడితే గాని డొక్కాడని పేద కూలీలు రోడ్డు ప్రమాదాల రూపంలో అసువులు బాస్తున్నారని సైదా ఆవేదన వ్యక్తం చేశారు అటువంటి నిరుపేద కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సైదా చెప్పారు.



# వెలుగొండ ప్రాజెక్టు కి రాష్ట్ర బడ్జెట్ లో 2 వేల కోట్లు కేటాయించి నీరు విడుదల చేయాలి

## రైతుసంఘం డిమాండ్



**దొనకొండ ఫిబ్రవరి 17 పెన్ పవర్**

మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్లో కరపత్రాలు ఆవిష్కరణ పశ్చిమ ప్రకాశం ఆశా జ్యోతి అయిన శ్రీ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు కి ఈసంవత్సరం ప్రవేశ పెట్టబోయే రాష్ట్ర బడ్జెట్ లో 2 వేల కోట్లు కేటాయించి , మొదటి టన్నెల్ ద్వారా నీరు విడుదల చేయాలని రైతు సంఘం దొనకొండ మండల నాయకులు చిరుపల్లి అంజయ్య డిమాండ్ చేశారు. ఈరోజు దొనకొండ బస్టాండు సెంటర్ లో రైతులతో కలసి కరపత్రం ఆవిష్కరించి ప్రచారం చేస్తూ మాట్లాడుతూ దొనకొండ 19 గ్రామాలలోని 17,000 ఎకరాల సాగుభూమికి పారుదల వెలుగొండ ప్రాజెక్టు డిజైన్ లో ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడ్డ దొనకొండ ప్రాంతాని సాగు,తాగు నీరు రావడం , భూగర్భ జలాలు పెరగడం జరుగుతుందని , దొనకొండ పారిశ్రామిక కారిడార్ కి కూడా నీరు అందించ వచ్చునని ఇంజనీర్లు తెలుపుచున్నారని తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం ఈ ప్రాజెక్టు వలన ప్రజలకు కలుగుతుందని ఈ లాంటి ప్రాజెక్టు శంకుస్థాపన చేసి 30 సంవత్సరాలు అయినా వైసిపి,తెలుగుదేశం, కాంగ్రెసు పార్టీలు ప్రచారం కోసం ఓట్లు కోసం ఉపయోగించుకోవడం తప్ప నిధులు కేటాయించి పూర్తి చేసి సాగునీటిని విడుదల చేయాలని చిత్తశుద్ధి లేదని విమర్శించారు . ఇప్పటికైన తెలుగుదేశం ప్రభుత్వం స్పందించి ఈ బడ్జెట్ లో 2 వేల కోట్లు నిధులు కేటాయించి పూర్తి చేసిన మొదటి టన్నెల్ నుంచి నీరు విడుదల చేయాలని రైతు సంఘం అధ్వర్యంలో ఈ నెల 20వ తేదీ దొనకొండ మండల తాహాశీల్దార్ ఆఫీసు వద్దకు రైతులతో రాయబారం జరుగుతుందని ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో రైతులు దొనకొండ మండల రైతు అధ్యక్షులు పడితరపు.కోటయ్య, కొండబోయిన.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు. దాసరి కోటేశ్వరరావు, మట్టి కొయ్య. దావీదు,మేకల. నరసింహారావు, భక్తుల. బ్రహ్మయ్య, మల్లెల. చిన్న కాశిరెడ్డి, యగ్గోని.కోటేశ్వరరావు, జమ్మలమూడి. పేతురు, పగిడిపోవు మోహన్, మోడీ శ్రీను, మాలపోలు జల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి

*గ్రాడ్యుటి అమలు చేయాలి. మినీ సెంటర్లను మెయిన్ సెంట్రల్ గా మారుస్తూ జీవో ఇవ్వాలి.*

**అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ నిరసన**



**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 17**

అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సమస్యలు పరిష్కారం చేయాలని సోమవారం నాడు గిద్దలూరు ఐ సి డి ఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద ధర్నా చేసిపెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు డి స్వర్ణకుమారి ఏ మొన్న మాట్లాడుతూ గత వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో 42 రోజులు సమ్మె చేయగా అప్పటి అధికారులు అంగన్వాడి సమస్యలు పరిష్కారం చేస్తామని యూనియన్ నాయకత్వంతో రాతపూర్వకంగా మినిట్స్ కాపీ ఇవ్వడం జరిగిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపు పలుమార్లు సమస్యలపై విన్నవించుకున్న తమ సమస్యల పరిష్కారం చేయలేదన్నారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా అంగన్వాడి సమస్యలపై స్పందించి అంగన్వాడి సమస్యల పరిష్కారం కోసం బడ్జెట్లో విధులు కేటాయించాలని వారుకోరారు. అంగన్వాడీలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని , గ్రాడ్యుటి అమలు చేయాలని, రాష్ట్రంలో ఉన్న మొత్తం మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు చేస్తూ జీవో ఇవ్వాలని , ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు వర్తింపచేయాలని ,సాధికార సర్వేలో ప్రభుత్వ ఉద్యోగులం అనే పదాన్ని తొలగించాలని, పెండింగ్ లో ఉన్న సెంటర్ల టిఏ బిల్లులు చెల్లించాలని, మెన్ చార్జీలను పెంచాలని, ప్రీస్కూల్ బలోపేతానికి పిల్లల తల్లిదండ్రులకు తల్లికి వందనం పథకం అమలు చేయాలని అంగన్వాడీలు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు విజయలక్ష్మి, నీళ్ళు బాలమ్మ, రవణమ్మ వెంకటలక్ష్మి సిఐటియు నాయకులు టీ ఆవులయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ల పొదలు తొలగింపు





**పొన్నలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 17**

పొన్నలూరు నుండి ఉప్పలదిన్నె వెళ్ళు రోడ్డు మార్గంనకు ఇరువైపులా ముళ్ల చెట్లు పెరగడంతో రోడ్డు సక్రమంగా కనిపించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని అందులో భాగంగా ఎస్సై కె అనూక్ ఆధ్వర్యంలో జె సి బి తో రోడ్డు కిరువైపులా ఉన్న ముళ్ల చెట్లను తీయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ఎస్ ఆకారంలో మెలికలు ఉండడం రోడ్డుకి ఇరువైపులా చెట్లు పెరగడం వలన రోడ్డు సరిగా కనిపించక పోవడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని అందువలన ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. మెలికలు ఉన్న ప్రాంతంలో నెమ్మదిగా వెళ్లడం వలన ప్రమాదలు జరగవని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## అదనపు తరగతి గదుల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**- శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి**





**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఫిబ్రవరి 17**

అదనపు తరగతి గదులు, హాస్టల్ భవన నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. సోమవారం కనిగిరి మండల పరిధిలోని కంచర్లవారిపల్లి హైస్కూల్ లో నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదులను, హాస్టల్ భవనాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా విద్యార్థులు తింటున్న ప్లేట్ లో భోజనం తిని రుచి చూశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పలువురు టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రవణ యంత్రం అందజేత

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 17**

శ్రవణ యంత్రం మంజూరు చేయాలని దర్శి మండలం పోతవరం గ్రామానికి చెందిన వయో వృద్ధుడు యెనుముల చిన్న ఏడుకొండలు మీ కోసం కార్యక్రమంలో అర్జీ సమర్పించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రాంగణంలో అర్జీదారుడికి జిల్లా జాయింట్ కలెక్టర్ వినికిడి యంత్రాన్ని సోమవారం అందజేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి. అర్చన పాల్గొన్నారు.



# పెట్రోల్ బంక్ నిర్మాణం నిలిపివేయాలని వినతి



**కందుకూరు పెన్ పవర్ ఫిబ్రవరి 17**

కందుకూరు నియోజకవర్గఅభివృద్ధి కమిటీ తరపున అమరావతి రాజధాని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కందుకూరు పట్టణంలో తహసిల్దారు వారి కార్యాలయము నందు ఇండియన్ ఆల్ కార్పొరేషన్ వారు పెట్రోల్ బంక్ నిర్మించుటకు అనుమతి గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన జీవో నిలుపుదల చేసి విధంగా ఇప్పుడు కొత్తగా వచ్చిన కూటమి ప్రభుత్వమునకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు అభివృద్ధి కమిటీ సభ్యులు తోకల వెంకటేశ్వర్లు, పాలేటి కోటేశ్వరరావు, పొడపాటి శ్రీను, కలవకూరి మణికుమార్ తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**ఏఐటియుసి సిఐటియు**



**కందుకూరు పెన్ పవర్ ఫిబ్రవరి 17**

కందుకూరు మున్సిపాలిటీలో పారిశుద్ధ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఏఐటియుసి సిఐటియు నాయకులు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ కే అనూష ను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న మున్సిపాలిటీ జనాభా ప్రాతిపదికన పారిశుద్ధ కార్మికుల సంఖ్య పెంచాలని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు వచ్చే సిఎల్ లను సక్రమంగా ఇవ్వాలని, పిఎఫ్, హెల్త్ కార్డులకు సంబంధించి ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు బూసి సురేష్ బాబు, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి యర్రంశెట్టి ఆనంద మోహన్, సిఐటియు నాయకులు ఎస్ ఏ గౌస్, ఏఐటీయూసి అనుబంధ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కాకుమాని రవణమ్మ, నాయకులు పులి నాగేశ్వరరావు, సిఐటియు అనుబంధ మున్సిపల్ నాయకులు ఎద్దు కొండమ్మ, శేషమ్మ, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై దాడులు అరికట్టాలి

**– జెసికి ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ వినతి**

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 17**

రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ అధ్యక్షులు గొట్టిపాటి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మన్యం జిల్లా ప్రజాశక్తి విలేఖరిపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని కోరుతూ ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఒంగోలు గ్రీవెన్స్ హాల్లో సంయుక్త కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణను కలసి వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు గొట్టిపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇటీవల కాలంలో కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జర్నలిస్టులపై దుర్భాషలాడారని ,ఆదివారం మన్యం జిల్లా ప్రజాశక్తి విలేకరి రామారావుపై ఆ మండలం తెలుగుదేశం పార్టీ నాయకుడు దాడి చేయడంతో పాటు చంపుతామని బెదిరించారన్నారు .ఎంతో నిజాయితీగా వ్యవహరించే జర్నలిస్టులపై దాడులు జరగడం శోచనీయమన్నారు. జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు అటాక్స్ కమిటీలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం స్పందించి జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కోరారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టు లను కలిపి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.వి. బ్రహ్మం, ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.భక్తవత్సలం , ప్రజాశక్తి దినపత్రిక జనరల్ మేనేజర్ ఎమ్ఎల్ వి ప్రసాదరావు, జర్నలిస్టులు మీసాల శ్రీనివాస్, ఏ సువర్ణ రాజు,ఎల్ రాజు వి కోటయ్య సురేష్ ,మై కేబుల్ కెమెరామెన్ శ్రీనివాస చారి,జర్నలిస్టులు పాల్గొన్నారు.





## ఐదు సంవత్సరాలకు ఒకసారి

# జీవనమూర్తి జెండా మహోత్సవం

**భక్తులతో కిక్కిరిసి పోయిన అనుములపల్లె -గ్రామంలో వీధి ,వీధిలో సాంస్కృతిక కార్యక్రమాలు**

**ముగ్ధుడైన ఎమ్మెల్యే ముత్తుముల -జీవన మూర్తి స్వామి మహోత్సవం లో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల**

**బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి**









**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 17**

రాచర్ల మండలం, అనుమలపల్లె గ్రామంలో ఐదు సంవత్సరాలకు ఒక సారి జరిగే శ్రీ జీవనమూర్తి స్వామి జెండా మహోత్సవాన్ని సోమవారం అలయ కమిటీ అంగరంగ వైభవంగా భాజభజంత్రీల డప్పులవాయిద్యాలు, సాంస్కృతిక కార్యక్రమాల మధ్య నిర్వహించారు. గ్రామంలో ఎక్కడ చూసినా స్వామివారి భక్తులే భక్తులు. ఈ మహోత్సవంలో ముఖ్య అతిథులుగా గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారుఎమ్మెల్ అశోక్ రెడ్డి కి అలయకమిటీ ఘనస్వాగతం పలికారు. ఈ మహోత్సవంలో పాల్గొనేందుకు గిద్దలూరు నియోజకవర్గంలోని నలుమూలల నుండి భక్తులే కాకుండా రాష్టంలో పలుప్రాంతాల భక్తులు పాల్గొన్నారు, ఆలయ ప్రాంగణంలో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు,ఏర్పాటు చేశారు . కోలాటాలు, చెక్కభజనాలు వివిధ కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా బండలాగుడు పోటీలను నిర్వహించారు. బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఐదేళ్ళకు ఒకసారి నిర్వహించే జీవనమూర్తి స్వామి వేడుకలు గ్రామంలో సాంస్కృతిక కార్యక్రమాలతో పెద్ద పండుగ వాతావరణంలో నిర్వహించుకోవటం, ఇక్కడకు వేలాదిమంది భక్తులు రావటం ఒక పండుగ వాతావరణాన్ని తలపిస్తుందని, ఈ వేడుకల్లో పాల్గోనటం స్వామి వారి భక్తునిగా నాకు చాలా ఆనందంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కటికే యోగనంద్, పార్లమెంట్ నాయకులు గోపిరెడ్డి జీవన్ రెడ్డి, జిల్లా నాయకులు కుప్పా రంగసాయి, స్థానిక నాయకులు సిరిగిరి వెంకటపతి, భూపని కాశయ్య,మాజీ ఎంపీపీ రెడ్డి కాశిరెడ్డి, అంబవరం శ్రీనివాసరెడ్డి, మరియు రాచర్ల మండల తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, వేలాదిమంది ప్రజలు పాల్గోన్నారు.



# చింతగుంట్ల జీవన్ హత్య కేసులో భార్య జ్యోతికి ప్రభుత్వ ఉద్యోగం, మంత్లీ పెన్షన్, 8.25 లక్షల రిలీఫ్

**– ఫలించిన దళిత నేత నీలం నాగేంద్రరావు కృషి**



**కార్పొరేషన్ ఒంగోలు,పెన్ పవర్ 17**

ఒంగోలు కార్పోరేషన్ శివారు పేర్ణమిట్టలో 2020 జనవరి 25 న హత్యకు గురైన చింతగుంట్ల జీవన్ హత్య కేసులో భార్య జ్యోతికి ప్రభుత్వ ఉద్యోగం, మంత్లీ పెన్షన్, 8.25 లక్షల రూపాయల రిలీఫ్ మంజూరు చేస్తూ కలెక్టర్ తమీమ్ అన్సారియా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం ఒంగోలులోని తన కార్యాలయంలో దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాగేంద్రరావు మాట్లాడుతూ, పేర్నమెట్టకు చెందిన వారు ఎస్సీ మాల కులానికి చెందిన చింతకుంట్ల జీవన్ ను అక్రమ సంబంధం పెట్టుకున్నాడని హత్య చేశారన్నారు. ఒంగోలు తాలూకా పోలీసులు జీవన్ హత్యను మొదట అనుమానాస్పద మృతి కింద, క్రైమ్ నెంబర్ 33/2020 గా కేసు నమోదు చేశారన్నారు. హతుడు జీవన్ ఎస్సీ కావడం, పోస్టుమార్టం రిపోర్టులో మరణ కారణం హత్య అని తేలడంతో, అనుమానాస్పద మృతిని హత్య కేసుగా మార్చారన్నారు. ట్రైనీ ఎస్పీ జగదీష్ జీవన్ హత్య కేసు విచారించారన్నారు. నిందితుల్ని పోలీసులు అరెస్టు చేయకుండా వైసీపీ నాయకులు అడ్డు పడ్డారన్నారు. పోలీసులు ఈ కేసును నీరు గార్చేందుకు, జీవన్ మద్యం తాగి, నీరు లేక గొంతు ఎండి మరణించాడని, ముఖాన్ని జంతువులు చీల్చాయని కట్టుకథ అల్లారన్నారు. తమ ఆందోళన ఫలితంగా మరణ కారణం మార్చే సాహసం చేయలేకపోయారన్నారు. తమ ఆందోళన ఫలితంగా, హత్య కేసుగా మార్చారని, కానీ హంతకులను మాత్రం పట్టుకోలేక చేతులెత్తేసారన్నారు. హత్య జరిగిన మూడేళ్ల తర్వాత సాంకేతికంగా కేసును అన్ డిటెక్ట్ చేశారన్నారు. హంతకులను గుర్తించలేని అన్ డిటెక్ట్ ఎస్సీ ఎస్టీ హత్య కేసుల్లో బాధితులకు రిలీఫ్ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ కు ఇచ్చానన్నారు. కలెక్టర్ బాధితులకు రిలీఫ్ మంజూరు చేసే సమయంలో, జీవన్ తల్లి లుదియమ్మ జీవన్ బార్యా బిడ్డలకు రిలీఫ్ ఇవ్వొద్దన్నారని సంతనూతలపాడు తహసిల్దార్ కలెక్టర్ కు రిపోర్ట్ పంపారు. దీంతో రిలీఫ్ సుమారు రెండు సంవత్సరాలు నిలిచిపోయింది. ఈ దశలో నాగేంద్ర ఎస్సీ ఎస్టీ కేసుల్లో రిలీఫ్ ఇచ్చేందుకు ఉన్న రూల్స్ చూపి, జీవన్ భార్యాబిడ్డలకు ఐదు సంవత్సరాలుగా రిలీఫ్ రాలేదని, జీవన్ భార్యా పిల్లలు ఎలా బ్రతకాలని ప్రశ్నించారు. స్పందించిన జిల్లా కలెక్టర్ ఫైల్ సర్కులేట్ చేయమని ఆదేశించారు. చింతకుంట్ల జ్యోతి కి ప్రభుత్వ ఉద్యోగం, ప్రతినెల డిఏ తో కూడిన 5,000 రూపాయల మంత్లీ స్పెషల్ పెన్షన్, 8 లక్షల 25 వేల రూపాయలు నగదు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలులో అధికారుల వివక్ష, నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యాలకు నిదర్శనంగా చింతగుంట్ల జీవన్ హత్య కేసు చరిత్రలో నిలిచిపోతుందని నాగేంద్ర తెలిపారు. ఈ సమావేశంలో మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య, దుగ్గిరాల విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవతోనే అసలైన తృప్తి

**– ఫామిలి క్లబ్ అధ్యక్షులు పొట్టి వీర రాఘవరావు**

**కార్పొరేషన్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 17**

సమాజంలోని అట్టడుగు వర్గాలకు, అనాధలకు, అభాగ్యులకు చేతనైనంత సాయం చేయడం ఎంతో తృప్తినిస్తుందని, సమాజానికి కొంత తిరిగివ్వడం మరింత ఆనందాన్నిస్తుందని ఫ్యామిలీ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు పొట్టి వీర రాఘవరావు తెలిపారు. ఫ్యామిలీ క్లబ్ నిరంతర నిర్విరామ 40వ మాస సేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక హౌసింగ్ బోర్డ్ లోని బొమ్మరిల్లు అనాధ పిల్లల ఆశ్రమంలో 70 మంది అనాధ పిల్లలకు స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ చేశారు. అల్పాహారాన్ని, పండ్లు , ఆశ్రమంలో ఉంటూ పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు విద్యాసామగ్రి ఎగ్జామ్ పాడ్స్, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. అదే వేదికపై స్థానిక బలరాం కాలనీలోని ఉషోదయ వృద్ధుల ఆశ్రమంలో ఉంటున్న పేద వృద్ధ మహిళామూర్తులకు చీరలు, వృద్ధాశ్రమానికి నెలకి సరిపడా నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. అనంతరం గో సేవలో భాగంగా మడనూరులోని గో శాలకు పశువుల దాణా పంపించారు. కార్యక్రమంలో ఫ్యామిలీ క్లబ్ అధ్యక్షులు పొట్టి వీర రాఘవరావు, పి. విజయ్ కృష్ణ, శిఘాకొల్లి ఫణిరాజ్, తాళ్ళూరి శ్రీను, టి. పాండురంగారావు, బైసాని శ్రీనివాసరావు, బివికే రమేష్, కే చంద్ర మౌళి, నూకల వేంకటేశ్వర గుప్తా, తుమ్మ పూడి సత్యనారాయణ, ఆర్ఎస్ ఫాషన్స్ శ్రీనివాసరావు, బొమ్మరిల్లు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.





On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# బైర్ల కమలమ్మ మృతదేహం వద్ద నివాళులర్పించిన పలువురు అధికారులు



## కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించిన అధికారులు

## కమలమ్మ అంత్యక్రియలకు అందించిన సహకారం





**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 17**

జిబిఎస్ అనే అరుదైన వైరస్ వ్యాధితో మృతి చెందిన అలసందలపల్లె గ్రామానికి చెందిన బైర్ల కమలమ్మ మృతదేహం వద్ద పలువురు అధికారులు నివాళులర్పించి కమలమ్మ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. కొమరోలు మండలం దద్దవాడ పంచాయతీలోని అలసందలపల్లి గ్రామానికి చెందిన బైర్ల కమలమ్మ ఈనెల రెండవ తేదీన అనారోగ్యానికి గురి కావడంతో గిద్దలూరు లోని ప్రభుత్వ వైద్యశాలలో ఆమెకు చికిత్సలు చేయించినానంతరం మెరుగైన వైద్యం కోసం ఈ నెల మూడో తేదీన గుంటూరుకు తరలించి అక్కడి ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించారు. అక్కడి వైద్యులు చేసిన పరీక్షల ఆధారంగా కమలమ్మకు జిబిఎస్ వ్యాధి సోకినట్లుగా నిర్ధారించి ఆ దిశగా మెరుగైన వైద్య సేవలు అందించారు .అయితే కమలమ్మకు నరాల వ్యాధితో పాటు బీపీ షుగర్ లాంటి దీర్ఘ కాలిక వ్యాధులు ఉన్నందువల్ల ఆమె శరీరం నిరసించి చికిత్సకు సహకరించకపోవడం వలన ఆదివారం సాయంత్రం మృతి చెందినట్లుగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డి వెంకటేశ్వర్లు ప్రకటించారు. మృతి చెందిన కమలమ్మ మృతదేహాన్ని ఆదివారం రాత్రి కి స్వగ్రామమైన అలసందల పల్లెకు తరలించారు. గత మూడు రోజులుగా ఆ గ్రామంలో ఎంపీడీవో సయ్యద్ మస్తాన్వలి ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సిబ్బంది ఆ గ్రామంలో శానిటేషన్, క్లోరినేషన్ తదితర కార్యక్రమాలను చేపట్టి నిర్వహిస్తున్నారు. ఇక రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు రజాత్ భాను, హసీనా ఆరా ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నారు. సోమవారం ఆ గ్రామాన్ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డి వెంకటేశ్వర్లు ,ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారులు డాక్టర్ పద్మావతి ,డాక్టర్ రాహుల్, కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి, ఈ ఓ ఆర్ డి బ్రహ్మయ్య, రాజుపాలెం వైద్యాధికారులు రజాత్ భాను, హసీనా ఆరా, పీహెచ్ఎన్ రజిని, సిహెచ్ఓ రవి కిరణ్, ఏఎన్ఎం లక్ష్మి, పలువురు ఆశా కార్యకర్తలు దద్దవాడ పంచాయతీ కార్యదర్శి కాటూరు రమణ ,వీఆర్వో రంగనాయకులు ,ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ,దద్దవాడ సర్పంచ్ భూమా రమణమ్మ ,వైసీపీ నేత భూమా రమణయ్య, ఆ గ్రామ పెద్దలు కమలమ్మ మృతదేహం వద్ద నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. అనంతరం కమలమ్మ మృతదేహాన్ని మత సాంప్రదాయ బద్ధంగా అలంకరించి ఊరేగింపుగా స్మశాన వాటిక కు తరలించి అక్కడ అంత్యక్రియలు నిర్వహించారు .ఆ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ,గ్రామస్తులు, కమలమ్మకు కన్నీటి వీడ్కోలు పలికారు. అరుదైన జిబిఎస్ వ్యాధి కమలమ్మ కు సంక్రమించడం ఆమె కోలుకోలేక మృతి చెందడం బాధాకరం దురదృష్టకరమని ఎంపీడీవో మస్తాన్వలి పేర్కొన్నారు.

## వధు వరులను ఆశీర్వదించిన అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్..



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 17:**

బాపట్ల కమ్మ కళ్యాణ మండపంలో సోమవారం అంగరంగ వైభవంగా ఆంధ్రజ్యోతి బాపట్ల నియోజకవర్గ ఇన్చార్జి దుద్దుకూరి ధనరాజ్ కుమార్తె వివాహ రిసెప్షన్ అంగరంగ వైభవంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో వధూవరులను ఆశీర్వదించిన అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్.. నక్క వీరారెడ్డి, ముప్పిరి నాగరాజు, ఆంజి రెడ్డి, తదితరులు వధూ వరులను ఆశీర్వదించారు.

## ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ని అఖండ మెజార్టీతో గెలిపించండి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 17:**

ఉమ్మడి గుంటూరు – కృష్ణ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో ఈ రోజు బాపట్ల నియోజకవర్గం బాపట్ల పట్టణం లోని భీమావారి పాలెం పార్క్ దగ్గర నుండి ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేసి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు రూపానందరెడ్డి ,బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి , జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ ,బిజెపి బాల నారాయణ మరియు తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు,కార్యకర్తలకు, తదితరులు పాల్గొన్నారు.

# సురభేశ్వర కోన పునఃప్రాణ ప్రతిష్టలో బిజెపి నాయకులు

## అపి శెట్టి ఉదయ్ శంకర్ సి సి కెమెరాల బహుకరణ



**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 17**

రాచర్ల మండలం సురభేశ్వర కొనలో గుండ్ల కమ్మ నదీ తీరాన పురాతనమైన శైవక్షేత్రం లో వెలసిన శ్రీ పావినేశ్వర స్వామి దేవస్థానం లో నందీశ్వర విగ్రహ పునః ప్రాణ ప్రతిష్ట సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమం లో భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్ పాల్గొని మాట్లాడుతూ ఈ దేవాలయం 500 సంవత్సరాల కలిగి అపూర్వ శిల్పసంపదతో అలరారే మహిమాన్విత క్రేత్రమని ఇక్కడ వెలసిన స్వామి స్వయంభూ అని ఇక్కడ మునిపుంగవులు ,ఋషులు తపమాచరించి పరమ శివుని అభిషేకించి తరించిన క్షేత్రం అని అయితే కొందరు దుండగులు ఇక్కడ గుప్త నిధులున్నాయని ఆలయంలో పలు మార్లు త్రవ్వకాలు జరిపారని ఈనేపథ్యంలో నందీశ్వర విగ్రహం తదితర దేవతా విగ్రహాలను ధ్వంసం చేశారని . తిరిగి నందీశ్వరుని అదే ప్రదేశము లో పునఃప్రాణ ప్రతిష్ట చేశారని పేర్కొన్నారు. దేవాలయ పూర్వవైభవాన్ని మరింత వ్యాప్తి చేయడానికీ కృషి చేస్తామన్నారు ,భవిష్యత్తు లో ఆలయ విధ్వంసానికి గురి కాకుండా ఎటువంటి దొంగ తనాలు జరగకుండా దేవాలయానికి రెండు సి సి కెమెరా లు ఏర్పాటుకు దేవస్థాన కమిటీ కి అప్పగించడం జరిగిందన్నారు. ఈ కార్య క్రమం లో రాచర్ల మండల జన సేనా అధ్యక్షులు పుట్టా బాలకృష్ణ, మాగులూరు శ్రీకాంత్,మాగులూరి శ్రీనివాసులు,ఉలాపు శివశంకర్ నాయుడు,తిరుమల సెట్టి వెంకట రావు , లంకా జనార్ధన్,అనుమంతుల కోటేశ్వర రావు,తుమ్మల కుంట లోకేశ్వర రావు,నాయకులు కార్య కర్తలుపాల్గొన్నారు.

## రేపు చత్రపతి శివాజీ 395వ జయంతి వేడుకలను జయప్రదం చేయండి



**పెన్ పవర్, పామూరు, ఫిబ్రవరి17**

చత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని చత్రపతి శివాజీ యువసేన కమిటీ వారు కోరారు. మంగళవారం వారు మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి వేడుకలు బుధవారం సిఎస్ పురం రోడ్డులోని చత్రపతి శివాజీ నగర్ లో ఉదయం 10 గంటలకు జ్యోతి ప్రజ్వలన, 10:30 కు జెండా ఆవిష్కరణ, 11 గంటలకు శివాజీ చిత్రపటానికి పాలాభిషేకం, 11:30 కు పట్టణంలో ర్యాలీ, 12 గంటలకు సమావేశం జరుగును. ఈ కార్యక్రమానికి శివాజీ అభిమానులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని చత్రపతి శివాజీ యువసేన కమిటీ వారు ఒక ప్రకటనలో తెలిపారు.

# కుంట భూముల సంరక్షణకు సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం

**గుడ్లూరు, పెన్ పవర్,,ఫిబ్రవరి 17:**

మండలంలోని దారకానిపాడు గ్రామపంచాయతీలోని సర్వే నెంబర్ 19/2 లోని కుంట పోరంబోకు భూమిని ఆక్రమించి, అక్రమ కట్టడాలు నిర్మిస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రముఖ జర్నలిస్టు గౌడ పేరు రామయ్య సోమవారం కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దారకానిపాడు గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 19/2 లోని కుంట పోరంబోకు ప్రభుత్వ భూమిని డబ్బు, రాజకీయ పలుకుబడి కలిగిన వ్యక్తులు ఆక్రమించి, అక్రమ కట్టడాలు నిర్మిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకొని, ప్రభుత్వ భూములలో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను తొలగించాలని గుడ్లూరు ఎంపీడీవోకు అనేకమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి స్పందన లేదని, దీనితో సబ్ కలెక్టర్ కు ఆయన వివరించారు. ఈ సమస్యను వాస్తవ పరిశీలన చేసి, తగు చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ ను కోరారు. దానికి స్పందించిన సబ్ కలెక్టర్ తక్షణం ప్రభుత్వ భూములలో ఉన్న ఆక్రమణలను తొలగించాలని గుడ్లూరు ఎంపీడీవోను ఆదేశించారు.



## బేస్తవారిపేట మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడిగా జక్క




**బేస్తవారిపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 17**

బేస్తవారిపేట మండలం ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఎన్నికల ను జిల్లా ఎన్నికల అధికారుల సమక్షంలో సోమవారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో బేస్తవారిపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా జక్క సుబ్రహ్మణ్యం ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. సెక్రటరీగా వాగిచర్ల మారుతి ప్రసాద్, ఉపాధ్యక్షులుగా దోగిపర్తి కొండలు, ట్రెజరర్ గా శ్రీరామ్ ప్రసాద్, జాయింట్ సెక్రటరీగా ముప్పూరి వెంకటేశ్వర్లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన మండల ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులకు మండలములోని గ్రామాల ఆర్యవైశ్య సంఘం సభ్యులు పలువురు అభినందనలు తెలియజేశారు.

# పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా :ఎమ్మెల్యే








**వేటపాలెం,పెన్ పవర్,ఫిబ్రవరి 17**

వేటపాలెం మండలం అక్కయ్యపాలెం పంచాయతీ నందు యానాది సంఘం ఆ.ఏ.ఆ.ఐ స్కూల్ ను తనిఖీ చేసిన చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య అనంతరం విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేశారు, స్కూల్ ను మోడల్ స్కూల్ గా మార్చటానికి కావాల్సిన ప్రతిపాదనను ఇంజనీరింగ్ శాఖ వారిచే తయారు చేయించి ఎంఈఓ ద్వారా పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. పాఠశాల ఆటస్థలం సేకరణపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పురుషోత్తం ఎంపీడీవో రాజేష్ బాబు వేటపాలెం స్థానిక నాయకులు పాఠశాల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# బీసీ హాస్టల్ భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



**చీరాల,పెన్ పవర్,ఫిబ్రవరి 17**

చీరాల మండలం వాడరేవు గ్రామంలో నిరుపయోగంగా ఉన్న బీసీ హాస్టల్ భవనాన్ని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య సోమవారం పరిశీలించారు. సందర్భంగా నిరుపయోగంగా ఉన్న హాస్టల్ భవనానికి మరమ్మతులు చేసి, అందుబాటులో ఉన్న సచివాలయాలను ఈ భవనంలోకి మార్చాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో పంచాయతీ, రెవెన్యూ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# చెత్త నుండి సంపద తయారీ కోసం కృషి చేయాలి

**డిపిఓ కె.ఎల్.ప్రభాకర్ రావు**

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 17:**




గ్రామంలోని ప్రతి కుటుంబం నుంచి తడి చెత్తని పొడి చెత్తని వేరువేరుగా సేకరించి వర్మీ కంపోస్టు, డ్రైవేస్టు అమ్మకాల ద్వారా పంచాయితీకి ఆదాయ వనరులు పెంచుకోవాలని బాపట్ల జిల్లా పంచాయతీ అధికారి కేఎల్ ప్రభాకరరావు చెప్పారు. సోమవారం ఈస్ట్ బాపట్ల పంచాయతీలోని నందిరాజ్ తోటలో గల ఎస్ డబ్ల్యు పి సి షెడ్ ని డిపిఓ ప్రభాకరరావు తనిఖీ చేశారు. గ్రామంలో రోడ్ల పైన, బహిరంగ ప్రదేశాలలో చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని పంచాయితీ సిబ్బందికి సూచనలు చేశారు. డిపిఓ తో పాటు బాపట్ల డి.ఎల్.పి.ఓ కుమారస్వామి, ఈవో పి ఆర్ అండ్ ఆర్ డి అయినంపూడి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు పాల్గొన్నారు.

# కార్పొరేట్ స్థాయి వైద్యం పొందలేని బాధితులకు, ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుంది

**చీరాల శాసనసభ్యులుమద్దులూరి మాలకొండయ్య**





**చీరాల, పెన్ పవర్, ఫిబ్రవరి 17**

చీరాల ఎమ్మెల్యే కొండయ్య కృషి ఫలితంగా నియోజకవర్గంలో అనారోగ్యం బారిన పడిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి తక్షణ ఆర్థిక సాయం అందుతోంది. సోమవారం సీఎం సహాయ నిధి నుండి ఆర్థిక సాయం మంజూరైన 18 మందికి 25 లక్షల రూపాయల విలువ చేసే చెక్కులను కొండయ్య లబ్ధిదారులకు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి ప్రథమ ప్రాధాన్యం ఇస్తోందని,పేదల ప్రాణాలు నిలబెడుతోందని తెలిపారు.

# వేతనాలు పెంచాలంటూ అంగన్వాడీలు ధర్నా





**వేటపాలెం,పెన్ పవర్,ఫిబ్రవరి 17**


అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రేఖ ఎలిజిబెత్ డిమాండ్ చేశారు సోమవారం వేటపాలెం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలన్నారు మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని తెలిపారు సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యుటి ఇవ్వాలని డిమాండ్ చేశారు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు చెల్లించకపోవడంతో అంగన్వాడీలు దీనస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదం వ్యక్తం చేశారు చట్టపరంగా అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే రాబోయే రోజులలో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో చీరాల సిఐటియు పట్టణ అధ్యక్షులు, వేటపాలెం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు ఎం వసంతరావు ప్రాజెక్ట్ అధ్యక్షురాలు పి.ప్రమీల ప్రాజెక్ట్ కార్యదర్శి ఎ. బ్యూలా, సుజీవన. సెక్టార్ లీడర్స్ పద్మ , శిరీష, పద్మావతి, బుల్లేమ్మాయి, జ్యోతి,లక్ష్మి, సులోచన, అనిత, జ్యోతి.భులక్ష్మి, నిర్మల, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# వేణు గోపాలస్వామి కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**వేటపాలెం,పెన్ పవర్,ఫిబ్రవరి 17**

వేటపాలెం మండలం చల్లారెడ్డి పాలెం గ్రామంలో కొలువుదీరిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి కళ్యాణ మహోత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులచే స్వామివారి కల్యాణ కార్యక్రమం కనుల పండువుగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు,కూటమినేతలు పాల్గొన్నారు.






# కూటమి అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందాం

**నక్కల వెంకటస్వామి పిలుపునిచ్చారు**



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 17:**



ఉమ్మడి కృష్ణాజిల్లా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎన్ డి ఏ బలపరిచిన కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందాం అని బాపట్ల పార్లమెంటు ఉపాధ్యక్షుడు నక్కల వెంకటస్వామి పిలుపునిచ్చారు. ఈరోజు కట్టావాదలో కార్యకర్తలతో ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం అన్నారు ఈ కార్యక్రమంలో నర్రవారిపాలెం సర్పంచ్ నక్కల శేషాద్రి మార్పు పద్మారావు కాగిత దిలీప్ పేర్లి పరిశుద్ధ రావు తదితరులు పాల్గొన్నారు.